RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 178 పేజీలు - 08 సోమవారం 25 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....


- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ఒకే కుటుంబంలోని 8 మంది మృతి

ఆల్చిప్పల కోసం వెళ్లి నదిలో మునిగి..

ఉత్తర కన్నడ జిల్లాలో ఘోరం

ఒక్కసారిగా నీటి మట్టం పెరగడమే కారణం




# నీట్ లీకేజీపై మోడీ మౌనం

### ప్రమాదంలో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్

### ప్రధాని స్పందించరేం : రాహుల్ గాంధీ ఫైర్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 24:** నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రధాని మోడీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్‌లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని పేర్కొన్నారు. అందుకే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) ఆధ్వర్యంలో జరిగిన నిరసన వీడియోను జతచేస్తూ రాహుల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో రాహుల్ ప్రధాని మోడీపై విమర్శలు గుప్పించారు. "లక్షలాది మంది యువకులు రోడ్లపైకి వచ్చినప్పుడు, 22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడినప్పుడు కూడా ప్రధాని మిగతా2లో...




## కలకలం రేపుతున్న ఎబోలా వైరస్..

### - ఏపీలో అప్రమత్తం

**తొలి అక్షరం/అమరావతి , మే 24:** ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రాణాంతక ఎబోలా వైరస్ కేసులు పెరుగుతున్న కారణంగా ఏపీ ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. సూడాన్, కాంగో, ఉగాండాల నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి వచ్చే వారికి వైద్య పరీక్షలు జరుపాలని నిర్ణయించింది. మిగతా2లో...

## చర్చలలో గణనీయ పురోగతి : అమెరికా

● శాంతి ఒప్పందంపై విస్తృత చర్చలు : ట్రంప్ అణు కార్యక్రమంపై చర్యలకు అంగీకరించం : ఇరాన్



**తొలి అక్షరం/వాషింగ్టన్/టెహ్రాన్, మే 24:** ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలలో 'గణనీయ పురోగతి' కన్పిస్తోందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో చెప్పారు. అయితే ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకుండా చేయాలన్న అమెరికా లక్ష్యాన్ని ఆయన పునరుద్ఘాటించారు. 'ఇరాన్ వద్ద ఇకపై అణ్వాయుధం అనేదే ఉండకూడదు. ఈ విషయంలో మా అధ్యక్షుడు చాలా స్పష్టమైన వైఖరితో ఉన్నారు' అని అన్నారు. హార్మూజ్ జలసంధిలో ప్రయాణి స్తున్న నౌకలను ధ్వంసం చేస్తామంటూ ఇరాన్ చేస్తున్న హెచ్చరికలు ప్రమాదకర సంప్రదాయానికి తెర తీస్తున్నా యని చెప్పారు. 'అది వారి సొంతం కాదు. అది అంతర్జాతీయ జలమార్గం. దానిని ఉపయోగించుకుం టున్న వాణిజ్య నౌకలను ధ్వంసం చేస్తామని వారు చెబుతున్నారు. ఇది చట్టవిరుద్ధం' అని అన్నారు. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ శాంతి ఒప్పందంపై విస్తృత చర్చలు జరుగుతున్నాయని మిగతా2లో...



## సీఎంతో తమిళనాడు మంత్రి భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 24:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తమిళనాడు మంత్రి పి విశ్వనాథన్ భేటీ అయ్యారు. ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సీఎం అభినందించారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాల గురించి సీఎంను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ తరుపున విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మిగతా2లో...

## మక్కలు కొనేందుకు మరో రూ.1800 కోట్లకు ఆమోదం

### కొనుగోళ్లపై కేంద్రం స్పందించకపోవడంతోనే ఈ నిర్ణయం : మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 24:** ఎన్నిసార్లు లేఖలు రాసినా...కేంద్ర మంత్రులకు విన్నవించినా మక్కల కొనుగోళ్లపై కేంద్రం స్పందించడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం ఇప్పటికే కేటాయించిన రూ.4 వేల కోట్లకు అదనంగా మరో రూ.1800 కోట్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారని ప్రకటించారు. ఆదివారం ఈ మేరకు మంత్రి తుమ్మల ఒక ప్రకటన విడుదల చేశారు. యాసంగి 2025-26 సీజన్‌లో రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ సీజన్ లో మొక్కజొన్న సాగు 16.13 లక్షల ఎకరాలకు పెరిగిందని చెప్పారు. ఎకరాకు సగటు దిగుబడి 26.57 క్వింటాళ్లుగా నమోదవ్వడంతో మొత్తం ఉత్పత్తి 42.87 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందనీ, రైతులకు కనీస మద్దతు ధర అందేలా ప్రభుత్వం ఇప్పటికే రూ.4,172.94 కోట్ల గ్యారంటీ ఇవ్వగా, అదనంగా మరో 6.53 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు రూ.1867.77 కోట్ల బ్యాంకు గ్యారంటీకి క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నదని వివరించారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 354 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు మిగతా2లో...

## చంద్రబాబు అణచివేత చర్యలతో ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదం : వైఎస్ జగన్



**తొలి అక్షరం/అమరావతి, మే 24:** ఏపీలో చంద్రబాబు అణచివేత చర్యలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నియంతలా మారిన చంద్రబాబు పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారని ట్విటర్‌లో ఆరోపించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతు నులుముతున్నారని వెల్లడించారు. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం మామిళ్లపల్లెలో కాపు సామాజిక వర్గానికి చెందిన రైతుల పరామర్శకు వెళ్తున్న వైసీపీ నేతలు మిగతా2లో...

## నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు

● తెలంగాణ మహిళా సాధికారతకు కొత్త దిశ ● కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే సంకల్పం ● ఆదాయ వనరులు కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 24:** రాష్ట్రంలో మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కొత్త అర్థం చెబుతోంది. ఒకప్పుడు కేవలం పొదుపు సంఘాలుగా ఉన్న మహిళా స్వయం సహాయక బృందాలు ప్రజా ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వామ్య శక్తులుగా ఎదుగుతున్నాయి. ఆడబిడ్డలను సంక్షేమ లబ్ధిదారుల స్థాయి నుంచి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో మిగతా2లో...



## కాంగ్రెస్‌ను మూసీలో కలపాలి: కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 24:** రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల కళ్ల నుంచి రక్తం కారుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో అందరకీ అన్యా యం జరిగిందని అన్నారు. అంబర్ పేటలో బిఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. కెటిఆర్ మీడియాతో మాట్లాడారు.

మిగతా2లో...


## కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యమైంది : ఉత్తమ్



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 24:** వ్యవసాయ ఉత్పత్తులను ఇంత భారీగా కొన్న రాష్ట్రం మరొకటి లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఖరీఫ్, రబీ పంటలకు కలిపి రూ. 42 వేలకోట్ల నుంచి రూ. 45 వేల కోట్లు చెల్లిస్తున్నామని అన్నారు. ఇన్ని వేల కోట్లతో వరి ధాన్యం కొనుగోలు ఎక్కడా, ఎప్పుడూ జరగలేదని, కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యమైందని అన్నారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## మీడియా సంస్థలపై కేంద్రమంత్రి బండి పరువు నష్టం దావా

### - 57 పేజీలతో కూడిన కేసు దాఖలు



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 24:** తన పరువుకు భంగం కలిగేలా వార్తలు, కథనాలు ప్రసారం చేశారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మీడియా సంస్థలు, ఎక్స్ ఖాతాలు, యూట్యూబ్ లింకులపై ఆయన పరువు నష్ట దావా వేశారు. ఆదివారం ఈమేరకు ఆయన మీడియాకు 257 పేజీలతో కూడిన మిగతా2లో...

# ఒకే కుటుంబంలోని 8 మంది మృతి

**తొలి అక్షరం/సిరాలి , మే 24:** కర్నా టకలోని ఉత్తర కన్నడ జిల్లా భట్కల సమీపంలోని తత్తెహక్కలు నదిలో నత్తగుల్లల సేకరణ కోసం దిగిన ఒకే కుటుంబానికి చెందిన 11 మంది గల్లంత య్యారు. సమాచారం అందుకున్న పోలీ సులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 8 మంది మృతదేహాలను వెలికితీశారు. మృతులంద రినీ భట్కల తాలూకా సిరాలి గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మిగిలిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు. “ఉత్తర కన్నడ జిల్లాలోని నదీతీర ప్రాంత ప్రజలు సీజనల్‌గా ఇలా నత్త గుల్లలు సేకరిస్తుంటారు. అదే విధంగా శిరాలీ గ్రామానికి చెందిన సుమారు 14 మంది నత్తగుల్లల (కప్పగుల్లలు) సేకరణ కోసం నదిలోకి దిగారు. అయితే వారు నీటి మట్టాన్ని సరిగ్గా అంచనా వేయకుండా లోతైన ప్రాంతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో ఒక్కసారిగా నీటి ప్రవా హం పెరగడంతో ఒకరిద్దరు కొట్టుకుపో యారు. దీనితో వారిని రక్షించేందుకు మరికొందరు నదిలోకి దూకారు. కానీ వారు కూడా బలమైన నీటి ప్రవాహంలో చిక్కుకుపోయారు. “ఇప్పటి వరకు 8 మంది మృతదేహాలను వెలికితీశాం. మిగి లిన వారి కోసం గాలింపు చర్యలు జరుగు తున్నాయి” అని పోలీసులు తెలిపారు.**మృతుల వివరాలు** మృతులను ఉమేశ్ మంజునాథ్ నాయక్ (40), లక్ష్మి మహాదేవ్ నాయక్ (42), లక్ష్మి జట్టప్ప నాయక్ (30), లక్ష్మి అప్పన్న నాయక్ (60), లక్ష్మి శివరామ్ నాయక్ (49), జ్యోతి మస్తమ్మ నాయక్ (34), మాలతి నాయక్ (38), మస్తమ్మ నాయక్ (60)గా గుర్తించారు. ఇక నీటి ప్రవాహంలో చిక్కుకున్న నాగరత్న, మహాదేవిలను రక్షించి, వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. రెస్క్యూ సిబ్బంది, పోలీసు బృందాలు, స్థానికులు నదిలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన 8 మంది చనిపోవడంతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి. **ప్రమాదానికి కారణం?** ఈ ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా నదిలీ ప్రవాహ ఉధృతి ఒక్కసారిగా పెరిగిందని, గుల్లలను సేకరిస్తూ నదిలోని లోతైన ప్రాంతాల్లోకి వెళ్లిన పలువురు ఈ ప్రవాహంలో చిక్కుకొని కొట్టుకొనిపోయారని పోలీసులు పేర్కొన్నారు. “చేపల వేటలాగే, నత్తగుల్లలు సేకరణ కొందరికి జీవనోపాధి కల్పించే ఒక వృత్తిగా ఉంది. మునిగి పోయిన వారిలో చాలా మందికి ఈ పనిలో మంచి అనుభవం ఉంది. వారిలో చాలా మందికి ఈత కూడా వచ్చు. అందుకే ప్రమాదానికి గల కారణాలపై ఇంకా నిర్ధరించాల్సి ఉంది” అని పోలీసులు తెలిపారు.

# చర్చలలో గణనీయ పురోగతి : అమెరికా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. హార్ముజ్‌ను తిరిగి తెరవడం జరుగుతుందని అన్నారు. ఇరాన్ తాజా ప్రతిపాదనను సమీక్షించి ఒప్పందానికి తుది రూపు ఇవ్వాలని ఆయన ప్రాంతీయ నేతలను కోరారు. ‘ఒప్పందం పైన అయినా సంతకం జరగాలి. లేకుంటే వారిపై తీవ్రంగా దాడి అయినా జరగాలి’ అని అన్నారు. ఇరాన్‌తో ఒప్పందం కుదరడానికి, కుదరకపోవడానికి సమానంగా అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. కాగా తన అణు కార్యక్రమానికి సంబంధించిన ఎలాంటి చర్యలకు టెహ్రాన్ అంగీకరించలేదని ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. జలసంధి మీదుగా నౌకల రాకపోకలు పూర్వపు స్థితికి చేరుకోబోవని స్పష్టం చేసింది.**సుప్రీం నేత నిర్ణయమే ఫైనల్ : పెజెష్కియాన్** టెహ్రాన్‌తో విస్తృత చర్చలు జరుగుతున్నాయంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పందిస్తూ సుప్రీం నేత అనుమతి లేకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని చెప్పారు. ఏ నిర్ణయమైనా సుప్రీం జాతీయ భద్రతా మండలి నిర్ణయానికి లోబడే ఉంటుందని అన్నారు. ఇదిలావుండగా ఇరాన్ నేతలతో చర్చలు జరిపిన అనంతరం పాకిస్తాన్ మిలిటరీ చీఫ్ అశిం మునీర్ ఇస్లామాబాద్ చేరుకున్నారు. తుది అవగాహన దిశగా పురోగతి ప్రోత్సాహకరంగా ఉన్నదని పాక్ వ్యాఖ్యానించింది. మరోవైపు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, అమెరికా అధికారుల మధ్య నెలకొన్న అభిప్రాయ బేధాలను తొలగించేందుకు ఖతార్, ఈజిప్ట్, తుర్కియే, సౌదీ అరేబియా, పాకిస్తాన్ వంటి ప్రాంతీయ మధ్యవర్తిత్వ దేశాలు అనేక దఫాలుగా చర్చలు జరుపుతు న్నాయి. యుద్ధానికి ముగింపు పలికేందుకు ఉద్దేశించిన అవగాహనా ఒప్పందంపై జరుగుతున్న చర్చలు తుది దశలో ఉన్నాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ధృవీకరించారు.

**ప్రతిపాదిత ఒప్పందంలో ఏముంది?**

హార్ముజ్ జలసంధిని క్రమేపీ తెరవడం, ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలను తొలగించడం, స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడం వంటి అంశాలు ప్రతిపాదిత ఒప్పందంలో ఉన్నాయని తెలుస్తోంది. విస్తృతమైన, మరింత సవివరమైన తుది ఒప్పందంపై 30 నుంచి 60 రోజుల పాటు చర్చలు జరుగుతాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి చెప్పారు. యుద్ధానికి ముగింపు పలకడం, అమెరికా దిగ్బంధాలను తొలగించడం, హార్ముజ్ జలసంధిలో స్థిరత్వాన్ని సాధించడం వంటి అంశాలకు శాంతి చర్చలలో ప్రాధాన్యత ఇస్తున్నామని ఇరాన్ తెలిపింది. చమురు ఎగుమతులపై ఆంక్షలు ఎత్తివేయడం, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయడం వంటి అంశాలు తమకు పెద్దగా ప్రాధాన్యత కలిగినవి కావని చెప్పింది. పాక్ నేతృత్వంలో జరుగుతున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు మద్దతు ఇస్తున్నందుకు ఖతార్‌కు కృతజ్ఞతలు తెలిపింది. **భద్రతా సేవల కోసమే హార్ముజ్‌లో టోల్ వసూలుపై ఇరాన్** వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిని దాటేందుకు వాణిజ్య నౌకల వద్ద వసూలు చేస్తున్న ఫీజులు, టోల్స్ భద్రతా చర్యలలో భాగమేనని ఇరాన్ స్పష్టం చేసింది. నౌకలకు భద్రత కల్పించేందుకే తాము వాటిని వసూలు చేస్తున్నామని తెలిపింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌తో సమన్వయం చేసుకుంటూ గత 24 గంటల వ్యవధిలో 30కి పైగా నౌకలు హార్ముజ్‌ను దాటాయని చెప్పింది. కాగా అమెరికాతో భవిష్యత్తులో చర్చలు జరగాలంటే యుద్ధాన్ని అన్ని రకాలుగా ఆపాల్సిందేనని ఇరాన్ అధికారి ఒకరు అన్నారు. ఒప్పందం కుదరాలంటే సానుకూల దౌత్య వాతావరణం ఒక్కటే సరిపోదని విశ్వసనీయ వర్గాలు తేల్చి చెప్పాయి.

# మక్కలు కొనేందుకు మరో రూ.1800 కోట్లకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చేసి ఇప్పటికే 12.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను 2,33,000 మంది రైతుల నుంచి సేకరించామని చెప్పారు. రూ.1100 కోట్లతో జొన్న కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పొద్దుతిరుగుడు పంటను 25 శాతానికి మించి కొనుగోలు చేయాలనీ, జిల్లాల వారీగా జొన్న కొనుగోళ్ల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పదేండ్లలో మొక్కొజొన్న కొనుగోళ్లకు ఖర్చు చేసిన మొత్తాన్ని తమ ప్రభుత్వం ఈ ఒక్క సీజన్లోనే ఖర్చు చేస్తున్నదని వివరించారు. జొన్న కొనుగోళ్లలో పదేండ్లలో దానికంటే ఇప్పటికే రెండింతలు ఖర్చు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో మొక్కజొన్న కొనుగోళ్ల కోసం మొత్తం రూ.5063 కోట్ల మేర మాత్రమే ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం మాత్రం రైతుల ప్రయోజనాల కోసం ఈ ఒక్క యాసంగి సీజన్‌లోనే దాదాపు రూ.6000 కోట్ల మేర వ్యయం చేస్తోందని స్పష్టం చేశారు.

ప్రస్తుతం మార్కెట్లో జొన్న ధర క్వింటాకు సుమారు రూ.2000 మాత్రమే ఉండగా కేంద్రం నిర్ణయించిన ఎమ్ఎస్‌పీ రూ.3699గా ఉందని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ.1100 కోట్లకు పైగా వ్యయంతో జొన్న కొనుగోళ్లు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 4.03 లక్షల ఎకరాల్లో జొన్న సాగు జరిగి 4.03 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉన్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా జొన్న కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో జొన్న కొనుగోళ్ల కోసం కేవలం రూ.374 కోట్లు ఖర్చుపెట్టిందని విమర్శించారు. పొద్దుతిరుగుడు పంట విషయంలో కేంద్ర ప్రభుత్వం కేవలం 25 శాతం కొనుగోలు పరిమితి మాత్రమే అనుమతించిందనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆ పరిమితికి మించి కొనుగోళ్లు చేపట్టాలని నిర్ణయించిందని వివరించారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు ఎమ్ఎస్‌పీ క్వింటాకు రూ.7721 ఉండగా మార్కెట్ ధర రూ.5376 మాత్రమే ఉండటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.

కేంద్రానికి పంపిన ప్రతిపాదనలతో పాటు రాష్ట్ర పూల్ ద్వారా అదనంగా 10,175 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, మార్కెట్‌లో ధరలు స్థిరీకరించడం, రైతు ఆదాయాన్ని రక్షించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

“ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక”లో భాగంగా మే 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు నిర్వహించనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాలు, ఆరోగ్యం, పోషణ, పారిశ్రామిక ప్రగతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు.మహిళా వారోత్సవాల సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలు, సెర్ప్, మెప్మాల ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు, ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పారిశ్రామిక ప్రదర్శనలు, ఆరోగ్య శిబిరాలు, యువతులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మహిళా సాధికారత కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను లబ్ధిదారుల స్థాయి నుంచి పారిశ్రామిక వెత్తలుగా, సంపద సృష్టికర్తల స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలకు ఐదేళ్లలో బ్యాంక్ లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయల రుణ సదుపాయం కల్పిచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు మహిళా సంఘాలకు రూ.60,487 కోట్ల రుణాలు అందించారు. వీటి ద్వారా లక్షల సంఖ్యలో మహిళలు సొంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు రూ.1,397 కోట్ల వడ్డీ రాయితీ మహిళా సంఘాలకు ప్రభుత్వం చెల్లించగామహిళా వారోత్సవాల్లో మరో రూ.650 కోట్లను చెల్లించనున్నారు. ‘ఇందిరా మహిళా శక్తి’ కార్యక్రమం ద్వారా మహిళలను స్వయం ఉపాధి రంగంలో బలోపేతం చేస్తున్నారు.

# కోకాపేటలో భారీ అగ్నిప్రమాదం..

● ఒక్కసారిగా చెలరేగిన మంటలు



**తొలి అక్షరం/హైదరాబాద్ , మే 24:** హైదరాబాద్ నగరంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం సాయంత్రం కోకాపేటలోని మూవీ టవర్స్ అపార్ట్ మెంట్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు క్రమంగా అపార్ట్ మెంట్ లోని ఫ్లాట్లకు వ్యాపించే అవకాశం ఉండటంతో.. అపార్ట్ మెంట్ వాసులు భయంతో బయటికి పరుగులు తీశారు. సి -- బ్లాక్ లోని సెల్లార్ మంటలు చెలరేగడంతో.. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారమివ్వగా.. ఫైరింజన్లు ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటల్ని ఆర్పేందుకు శ్రమిస్తున్నాయి. కాగా.. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఏరియా పోలీసులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ఈ అగ్నిప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కలకలం రేపుతున్న ఎబోలా వైరస్..

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆదేశించింది. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వైద్యాధికారులు ఎబోలాపై అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వైరస్ లక్షణాలున్న వారిని క్వారంటైన్ చేస్తామని ఆయన వెల్లడించారు. ఓడరేవులతో పాటు రోడ్డు మార్గాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కాగా ఎబోలాకు గురైన వారికి తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, విపరీతమైన వాంతులు, విరేచనాలు, ముక్కు, నోరు, అంతర్గత అవయవాల నుంచి తీవ్రమైన రక్తస్రావం జరుగుతుందని వివరించారు. కాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ మధ్య ఆఫ్రికాలోని ఉగాండా,కాంగో దేశాల్లో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. నమోదైన కేసుల్లో దాదాపు 50 శాతం మరణాలు సంభవిస్తుండడంతో వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది.

# నీట్ లీకేజీపై మోడీ మౌనం

(మొదటి పేజీ తరువాయి)

మోడీ మౌనం గా ఉంటున్నారు. అంటే ఈ ప్రభుత్వం సమాధానం చెప్ప డంపై కాకుండా, తప్పించు కోవడంపైనే దృష్టి పెట్టింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి, నీట్ వంటి పేపర్ లీక్‌లను అరికట్టడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేసే వరకు మేము విశ్రమించం.” అని రాహుల్ గాంధీ తెలిపారు.**విద్యార్థుల కలలపై దాడి!...** నీట్ పేపర్ లీక్ సమస్యపై ఎన్ఎస్‌యూఐ తనదైన రీతిలో స్పందించింది. నీట్-యూజీ 2026 పేపర్ లీక్ అనేది ’22 లక్షల మంది విద్యార్థుల కలలపై జరిగిన దాడి’ అని అభివర్ణించింది. విద్యార్థుల భవిష్యత్‌తో చలగాటమాడటాన్ని ఇకపై సహించేది లేదని, ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

# సీఎంతో తమిళనాడు మంత్రి భేటీ

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఆయన తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఇన్‌చార్జీ బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర నాయకులతో ఆయనకు సత్సంబంధాలున్నాయి.

# చంద్రబాబు అణచివేత చర్యలతో ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదం : వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

జోగి రమేష్, జూపూడి ప్రభాకర్, వరికూటి అశోక్‌బాబు, పీట నాగ మోహన్ కృష్ణ, అంబటి మురళి తదితర నాయకులు, కార్యకర్తలపై పోలీసుల దాడి అత్యంత హేయమని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వెళితే చంద్రబాబుకు బీపీ ఎందుకు వస్తోంది ? అంత ఫ్రస్టేషన్ ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ జర్నలిస్టు, మాజీ ఎమ్మెల్సీ, నిత్యం ప్రజా గొంతుకై నిలిచే ప్రొ. నాగేశ్వర్ గారిపై దగ్గరుండి కేసులు పెట్టించడం దారుణం కాదా? అని అన్నారు.మొక్కజొన్న కనీస ధర రూ.2,400 అయితే ఈ ఏడాది రూ.1,400- రూ.1,600లు కూడా రాలేదని పేర్కొన్నారు. తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో గ్రామంలో కొంతమంది కాపు సామాజిక వర్గానికి చెందిన రైతులు తమ మొక్కజొన్న పంటను, తమకు సంబంధించిన రైతు గోడౌన్‌లో నిల్వచేసుకుంటే, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తన అనుచరులతో దాడులు చేయించారని ఆరోపించారు. ఆ రైతులపై అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించారని వెల్లడించారు.ప్రతిపక్షం గొంతు నొక్కి, పోలీసులను రాజకీయ ఆయుధంగా వాడుకుంటూ ఎంతకాలం పాలిస్తారని అన్నారు. ప్రభుత్వ అక్రమాలు, అణచివేతలు, కక్షసాధింపులపై తమ పోరాటం ఆగదని,ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ ఎప్పటికీ గళం విప్పుతూ ఉంటుందని, ప్రజలకు అండగా ఉంటుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# మీడియా సంస్థలపై కేంద్రమంత్రి బండి పరువు నష్టం దావా

(మొదటి పేజీ తరువాయి)

కేసు ఫైల్ విడుదల చేశారు. అందులో శాటిలైట్ ఛానళ్లు, పలు యూట్యూబ్ ఛానళ్లు, ఎక్స్ అకౌంట్లు, ఇన్ స్టా గ్రామ్ అకౌంట్లపై పరువు నష్టం దావా దాఖలు చేశారు. 22 ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు, 50 ఎక్స్ ఖాతాలు, 99 ఇన్‌స్టాగ్రామ్‌లు, 45 యూట్యూబ్, వాటి లింకులపై ఆయన దావా వేశారు. ఇటీవల బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడంతో దానిపై మీడియా సంస్థలు పలు కథనాలు ప్రసారం చేసిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌ను మూసీలో కలపాలి: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ మీటింగ్ లో ధాన్యంపై కనీసం చర్చ జరగలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ మీటర్స్ పెడతామని తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ తానా అంటే సిఎం రేవంత్ రెడ్డి తందానా అంటున్నారని ఎద్దేవా చేశారు. కొందరు ఓట్లు తీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ‘సర్’ పై అందరు అలర్ట్ గా ఉండాలని సూచించారు. శనివారం, ఆదివారం వస్తే హైడ్రా వచ్చి పేదల ఇళ్లు కూల్చుతోందని, కాంగ్రెస్ ను మూసీలో కలపాలని మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజలకు పీకల వరకు కోపం ఉందని కెటిఆర్ పేర్కొన్నారు.


# కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యమైంది : ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశామని, రెండు పంటలకు కలిపి వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లిస్తున్నామని తెలియజేశారు. బెంగాల్ కార్మికులు ఈ సారి ఓట్ల కోసం వెళ్లి తిరిగి రాలేదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరించవద్దు అని తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉత్తమ్ కుమార్ హెచ్చరించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసినా అధికారులు కొనాల్సిందేనని, ఫీల్డ్ లో 21 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయని..కొరత లేదని అన్నారు. ఇసుక, సిమెంట్ రవాణా లారీలను వాడుకోవాలని అధికారులకు సూచించారు. రైసు మిల్లుల్లో తెలంగాణ ప్రజలు చాలా తక్కువగా పనిచేస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కువగా బిహార్, బెంగాల్ కార్మికులు పనిచేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మద్యం మత్తులో స్టీరింగ్ పడితే.. 10 ఏళ్లు జైలుకే...

- మల్కాజ్‌గిరి పరిధిలో వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్ వేట
- వారంలోనే 227 మంది మందుబాబులు రికార్డుస్థాయిలో అరెస్ట్
- తాగి ప్రమాదానికి కారణమైతే కల్పబుల్ హోమిసైడ్ కింద కఠిన చర్యలు
- రోడ్డుపై అమాయకుల ప్రాణాలతో చలగాటమాడితే సహించేది లేదు
- ట్రాఫిక్ డీసీపీ హెచ్చరిక



MALKAJGIRI POLICE COMMISSIONERATE

TRAFFIC ENFORCEMENT – WEEKLY REPORT (17.05.2026 TO 23.05.2026)

AN INTEGRATED EFFORT TO IMPROVE ROAD SAFETY AND ENSURE SEAMLESS TRAFFIC MOVEMENT

| S.No | VIOLATION TYPE | No of Challans Imposed |
|---|---|---|
| 1 | Cell Phone Driving | 2465 |
| 2 | Triple Riding | 1929 |
| 3 | Over Speed | 1599 |
| 4 | Signal Jump | 1668 |
| 5 | Wrong Side Driving | 10858 |
| 6 | Unauthorized Parking's/ Obstruction of carriage way | 13943 |

Drive smart. Don't start after a drink.

DRUNK & DRIVE CASES

| S.No | Police Station | Booked Cases |
|---|---|---|
| 1 | Alwal Tr PS | 89 |
| 2 | Trimulgherry Tr PS | 24 |
| 3 | Begumpet Tr PS | 13 |
| 4 | Gopalapuram Tr PS | 41 |
| 5 | Malakjgiri Tr PS | 11 |
| 6 | Jawaharnagar Tr PS | 0 |
| 7 | LB Nagar Tr PS | 13 |
| 8 | Vanasthalipuram Tr PS | 15 |
| 9 | Uppal Tr PS | 6 |
| 10 | Kushaiguda Tr PS | 10 |
| 11 | Ghatkesar Tr PS | 5 |
| | GRAND TOTAL | 227 |

A TOTAL OF (293) DD CASES WERE DISPOSED AND (11) RESPONDENTS WERE SENTENCED TO JAIL IN LAST WEEK.

CONTACT US: 8712662999 https://malkajgiripolice.telangana.gov.in/ @MKJTRAFFIC

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే24:** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్లపై మృత్యుపాశాలుగా మారుతున్న వాహనదారులపై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వారాంతంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో రికార్డు స్థాయిలో నిందితులను పట్టుకుని కటకటాల వెనక్కి నెట్టారు. ఈ నెల 17 నుంచి 23వ తేదీ వరకు మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో ఏకంగా 227 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడినట్లు ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఒక ప్రకటనలో వెల్లడించారు. పట్టుబడిన వాహనదారులందరినీ త్వరలోనే న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

**టూవీలర్లదే హవా:**

పోలీసులు పట్టుకున్న వాహనాల జాబితాను విశ్లేషిస్తే, చట్టాన్ని బేఖాతరు చేస్తూ రోడ్లపైకి వస్తున్న వారిలో ద్విచక్ర వాహనదారులే అత్యధికంగా ఉన్నారు. మొత్తం 227 కేసుల్లో వాహనాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.ద్విచక్ర వాహనాలు: 185కార్లు / నాల్గు చక్రాల వాహనాలు: 29ఆటోలు: 12భారీ వాహనాలు: 01పరిమితికి మించి 'మత్తు': తనిఖీల్లో పట్టుబడిన వారి బ్లడ్ ఆల్కహాల్ కాన్సంట్రేషన్ (బిఏసి) పరీక్షల ఫలితాలు చూసి పోలీసు అధికారులే విస్తుపోతున్నారు.నిబంధనల ప్రకారం ఉండాల్సిన దానికంటే అత్యధిక మోతాదులో మద్యం సేవించి, స్పృహ లేని స్థితిలో వాహనాలు నడిపినట్లు బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో తేలింది. 36 ఎంజీ నుంచి 200 ఎంజీ లోపు: 197 మంది 201 ఎంజీ నుంచి 300 ఎంజీ లోపు: 20 మంది 300ఎంజీ దాటి తీవ్ర మత్తులో ఉన్నవారు: 10 మంది కొత్త చట్టం ప్రయోగం.. ప్రమాదం చేస్తే 10 ఏళ్ల జైలు మద్యం తాగి వాహనం నడపడం కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదని, అది తీవ్రమైన నేరమని డీసీపీ హెచ్చరించారు. ఎవరైనా ఇరకాటపు స్థితిలో ఉండి వాహనాన్ని నడుపుతూ ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే.. వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)-2023 లోని సెక్షన్ 105 (హత్య కాని మానవ భంగం కింద నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తాం.ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు భారీగా జరిమానా విధిస్తారు అని డీసీపీ స్పష్టం చేశారు.

**కోర్టుల కొరడా: 11 మందికి కటకటాలు:**

మరోవైపు గడిచిన వారంలో (మే 17 నుండి 23 వరకు) న్యాయస్థానాలు సైతం మందుబాబుల పట్ల కఠినంగా వ్యవహరించాయి. వివిధ కోర్టుల్లో విచారణకు వచ్చిన మొత్తం 293 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను న్యాయమూర్తులు పరిష్కరిస్తూ సంచలన తీర్పులు ఇచ్చారు. 11 మంది నిందితులకు నేరుగా జైలు శిక్ష (రిమాండ్) విధిస్తూ, వారితో పాటు జరిమానా చెల్లించాలని ఆదేశించారు. ఇద్దరు నిందితులకు జరిమానాతో పాటు సమాజంలో మార్పు తెచ్చేలా 'సామాజిక సేవ' చేయాలంటూ వినూత్న తీర్పునిచ్చారు. మిగిలిన 280 మందికి భారీగా జరిమానాలు విధించి కోర్టులు హెచ్చరించాయి. మద్యం సేవించి వాహనాలు నడిపి తమ ప్రాణాల మీదకే కాకుండా, రోడ్డుపై వెళ్లే అమాయక పాదచారులు, ఇతర వాహనదారుల ప్రాణాలతో చలగాటం ఆడవద్దని, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# షాద్‌నగర్‌లో కొత్త ఆకర్షణగా పార్క్ ప్యాలెస్

- హోటల్, గేమ్స్ జోన్, బేకరీతో ఆకట్టుకున్న నూతన వేదిక
- అత్యాధునిక సౌకర్యాలతో గ్రామీణ ప్రాంతానికే మెట్రో స్థాయి హోటల్ అనుభూతి







**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ప్రారంభమైన "పార్క్ ప్యాలెస్" హోటల్ నగర స్థాయి సౌకర్యాలతో స్థానిక ప్రజలను ఆకట్టుకుంటోంది. రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి ఈ ప్రతిష్టాత్మక హోటల్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ... హైదరాబాద్ వంటి మహానగరాల్లో ఉండే అత్యాధునిక సౌకర్యాలను షాద్‌నగర్ వంటి పట్టణంలో ఏర్పాటు చేయడం అభినందనీయ విషయం అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి భారీ హోటల్ వ్యవస్థలు ఏర్పడటం అభివృద్ధికి సంకేతమని అన్నారు.అరేబియన్ ఫుడ్‌తో పాటు సంప్రదాయ వంటకాలు, కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక డైనింగ్ వాతావరణం, పిల్లల కోసం వినోదాత్మక గేమ్స్ జోన్, టీ ప్యాలెస్, బేకరీ వంటి విభిన్న విభాగాలతో "పార్క్ ప్యాలెస్" ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని కొనియాడారు.హోటల్ యాజమాన్యం హమీద్ షరీఫ్, అన్వర్ అహ్మద్, ఫైసల్ షరీఫ్, జైద్ అబ్దుల్లాలను మంత్రి, ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు అధిక ఖర్చులు లేకుండా మెరుగైన సౌకర్యాలు అందించేలా హోటల్‌ను తీర్చిదిద్దడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అవసరాలు కూడా మారుతున్నాయి.ఆ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇంత పెద్ద స్థాయిలో హోటల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం షాద్‌నగర్ ప్రాంతానికి గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి సరదాగా మాట్లాడుతూ...తప్పకుండా మా పిల్లలతో కలిసి ఈ హోటల్‌కు వస్తాను..కానీ బిల్ మాత్రం తీసుకుంటానని చెప్పడంతో అక్కడ నవ్వులు పూశాయి. ఎమ్మెల్యే శంకర్ కూడా తన కుటుంబంతో కలిసి సందర్శిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గునూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందెమోహన్, అగనూర్ విశ్వం, సయ్యద్ సాదిక్, కేకే కృష్ణ, వీర్లపల్లి సాజిద్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ డాక్టర్స్ సెల్ అడ్వైజర్‌గా డాక్టర్ మురళీ నాయక్ నియామకం

- ఆరోగ్య రంగ సేవలకు పార్టీ అధిష్టానం గుర్తింపు
- హర్షం వ్యక్తం చేసిన ఇనుగుర్తి మండల ఓబీసీ అధ్యక్షుడు మర్ద హరికృష్ణ



**తొలి అక్షరం/ఇనుగుర్తి మే 24:** మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ ను టీపీసీసీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం అడ్వైజర్‌గా నియమించడం పట్ల ఇనుగుర్తి మండల ఓబీసీ అధ్యక్షుడు మర్ద హరికృష్ణ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా మురళీ నాయక్ ప్రత్యేక గుర్తింపు సాధించారని తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సేవలో కొనసాగుతున్న నాయకత్వానికి ఈ పదవి మరింత గౌరవాన్ని తీసుకువచ్చిందన్నారు.మహబూబాబాద్ జిల్లాకు ఈ నియామకం గర్వకారణమని, మురళీ నాయక్ నాయకత్వంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందే అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని మర్ద హరికృష్ణ ఆకాంక్షించారు.



# సుండుపల్లిలో ఇంటింటికీ నాగారపమ్మ ఊరేగింపు

**తొలి అక్షరం/సుండుపల్లె మే 24 :** -సుండుపల్లె మం డలంలోని పెద నేని కాలువ గ్రామం ఈడిగ పల్లెలో ప్రసిద్ధి చెందిన నాగారపమ్మ జాతర ఉత్సవాలు వచ్చే నెలలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ముందస్తు ప్రచారంలో భాగంగా పూజారులు అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకిలో ఉంచి, ఎద్దుల బండిపై ఆదివారం గ్రామంలో ఇంటింటికీ ఊరేగించారు. అమ్మవారు తమ ఇళ్ల ముందుకు రాగానే మహిళలు, భక్తులు పసుపు, కుంకుమలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారులు భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమలు, నిమ్మకాయలను ప్రసాదంగా అందజేశారు.

# మానసిక వికలాంగులకి మెరుగైన సేవలు అందించాలి

- సీనియర్ సివిల్ కోర్టు జడ్జీ జి.సబిత




**తొలి అక్షరం/రామన్నపేట మే 24:** మండల లీగల్ సర్వీస్ అథారిటీ రామన్నపేట ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని రామన్నపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ మానసిక వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, వారికి అందిస్తున్న సేవలు, సంరక్షణ విధానాలపై ఆరా తీసి పరిశీలించారు. వారికి నాణ్యతతో కూడిన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అనంతరం ఆశ్రమంలోని రిజిస్టర్లు, సంబంధిత డాక్యుమెంట్లు పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జ్‌లు మీనాక్షి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.అలాగే వలిగొండలోని శాంతి నిలయం ఆశ్రమాన్ని కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

# భానుడి భీకర రూపం.. నెల్లికుదురులో ఇద్దరు వృద్ధుల ప్రాణాలు బలి

- ఉక్కపోత.. వడగాలులతో గ్రామంలో విషాద ఛాయలు
- బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రజాప్రతినిధులు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 24:** ఎండలు నిప్పుల వర్షంలా కురుస్తుండగా వడదెబ్బ ఇద్దరు వృద్ధుల ప్రాణాలను బలితీసుకున్న విషాద ఘటన మండల కేంద్రంలో ఆదివారం వెలుగుచూసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కొత్త రామయ్య (86), వీరగాని వీరమ్మ (84)లు గత రెండు రోజులుగా కొనసాగుతున్న తీవ్ర ఎండలు, ఉక్కపోత, వడగాలుల ప్రభావానికి గురై అస్వస్థతకు లోనయ్యారు. పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి ఇద్దరూ మృతి చెందారు.ఒకేరోజు ఇద్దరు వృద్ధులు మృతి చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుల కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కలచివేశాయి. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ పులి వెంకన్న, మాజీ జెడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్ది రాజేష్, వార్డు సభ్యులు గుండ్లపల్లి వెంకన్న నాయకులు, ఆకుల నరసయ్య, బంధారపు సుధాకర్, సత్తయ్య తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం







**తొలి అక్షరం/రామన్నపేట మే 24:** రామన్నపేట మండలంలోని వెల్లంకి, సిరిపురం, రామన్నపేట పట్టణం, దుబ్బాక, మునిపంపుల, ఎన్నారం గ్రామాల్లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంట వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి ఏపిఎం జానీ మాజీలు సర్పంచ్ గుత్తా . నర్సిరెడ్డి అప్పం లక్ష్మీ నరసింహ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్ మాజీ ఎంపీటీసీలు మాదూరు జ్యోతి తిమ్మాపురం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట మే 24:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లోని సువర్ణ గార్డెన్ లో లిగునుగుండ్ల సత్యనారాయణ గౌడ్ – మమత కుమార్తె,కుమారుడు హర్షిత, హర్షిత్ ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ వేడుకలో పాల్గొని చిన్నారులను అశ్వీరదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట మే 24:** నకిరేకల్ మండలం చందుపట్లలిగ్రామానికి చెందిన చెందిన లిచెరుకుపల్లి రాములు – సాలమ్మ కుమారుడు లినాగరాజు – మౌనిక ల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలోగార్లపాటి రవీందర్ రెడ్డి లినకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మొహమ్మద్ తాజోద్దీన్..

**తొలి అక్షరం/కరీంనగర్ మే 24:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న మహేష్ కుమార్ గౌడ్‌కు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.

## ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని: ప్రమీల

**తొలి అక్షరం/ఉప్పల్ మే 24:** హిమాయత్ నగర్ మాగ్దూన్ భవన్‌లో ఈనెల 25 26 తేదీల్లో జరిగే రాష్ట్ర ప్రజానాట్య మండలి మహాసభలను జయప్రదం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, వెంకటాచారి కోరారు. స్వాతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటంలో మరియు ప్రత్యేక తెలంగాణ పోరాటంలో పాల్గొని అనేక ఆటపాట మాటల ద్వారా తమ గళాలు వినిపించి నిత్యం ప్రజా సమస్యల కోసం పాటలు వినిపించే తెలంగాణ ప్రజానాట్యమండలి మహాసభలు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు.కల కల కోసం కాదు కలప్రజల కోసం అని వృత్తి కళాకారులకు అండదండగా నిలుస్తూ అనేక పోరాటాల్లో ముందు భాగంలో ప్రజానాట్యమండలి నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంబటి బాపిరాజు,దండు రమేష్,సైదమ్మ, మాధవి,రమా తార,మహాలక్ష్మి,నరసమ్మ, అండాలు,ఐలయ్య, ఇస్తారి, సోమరాజు,టిక్కమ్మతదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుని ఎన్నిక



**తొలి అక్షరం/గంగాధర మే 24 :**

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు గ్రామం వెంకటాయపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘము అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు కల్లేపెల్లి కృష్ణ ఉపాధ్యక్షులు కొత్తూరు అనిల్ ప్రధాన కార్యదర్శి కల్లేపెల్లి గంగ స్వామి సంయుక్త కార్యదర్శి గుండు మహేష్ కోశాధికారి ఉండేటి రమేష్ గాలి పెల్లి మహేష్ ప్రచార కార్యదర్శి కల్లెపెల్లి ప్రదీప్ గుండు మహేష్ కల్లెపెల్లిఅక్షయ్ సలహాదారు కల్లేపెల్లి మల్లేశం కల్లేపెల్లి మల్లయ్య గౌరవ అధ్యక్షులు కళ్లెపెల్లి మహేష్ కల్లేపెల్లి గంగసాగర్ పైవారిని పాలకవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

## పార్క్ ప్యాలెస్ ద్వారా ప్రజలకు మెరుగైన వినోదం,విశ్రాంతి సౌకర్యాలు లభిస్తాయి

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- పార్క్ ప్యాలెస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో ఏర్పాటు చేసిన పార్క్ ప్యాలెస్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ పార్క్ ప్యాలెస్ ద్వారా ప్రజలకు మెరుగైన వినోదం,విశ్రాంతి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని, కుటుంబాలు, పిల్లలు మరియు యువత కోసం ఆధునిక సదుపాయాలతో ఆహ్లాదకరంగా అభివృద్ధి చేయడంతో పట్టణ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్,పట్టణ కౌన్సిలర్లు అనిత రఘునాథ యాదవ్,బిఎస్ సుధీర్,మాజీ కౌన్సిలర్లు కానుగ అనంతయ్య,నందకిషోర్,ఈశ్వర్ రాజు,శ్రీనివాస్ గౌడ్,మహాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు పర్వేజ్, యాజమాన్యం జెయిద్ అబ్దుల, ఫైజల్ షరీఫ్,ఎండి అతీఖ్,మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో కొత్త అనుభూతికి శ్రీకారం: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

- ఆధునిక హంగులతో ప్రారంభమైన "ది పార్క్ ప్యాలెస్ ఫైన్ డైనింగ్"





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన ది పార్క్ పాలస్ ఫైన్ డైనింగ్ రెస్టారంట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. "Dine Play Elperience" అనే వినూత్న కాన్సెప్ట్‌తో షాద్‌నగర్‌లో ఈ తరహా ఆధునిక రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమని అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, యువత మరియు స్నేహితులు కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో సమయాన్ని గడిపేలా ఈ రెస్టారెంట్ రూపకల్పన చేయడం అభినందనీయమన్నారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, గోపాల్, శివ ఎస్పీ, అనిత రఘునాథ్, మాజీ కౌన్సిలర్లు కానుగు అంతయ్య, నంద కిషోర్, నాయకులు జామీ, పర్వేజ్, బాబ ఘోరీ, తబ్రేజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తాడు లేదు.. బొంగురం లేదు.. 90 శాతం పూర్తయిందా..?

- లక్ష్మీదేవి పల్లిని కుర్చీ వేసుకుని కట్టిస్తామన్నారు కేసీఆర్
- తోకా మూతిలేని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాటలు హాస్యాస్పదం..
- పాలమూరు ప్రాజెక్టులన్నీ అస్తవ్యస్తం..
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం..
- అందరి సహకారంతోనే నిధులు సాధ్యం: ఎమ్మెల్యే
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తదితర మంత్రులు ఎమ్మెల్యేలకు నా ధన్యవాదాలు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** తాడు, బొంగరం లేని పాలమూరు ప్రాజెక్టు తొంబై శాతం పూర్తయిందని తోకా మూతి లేని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్తున్నాడు.. పనులన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి.. అడ్డగోలుగా నిధులు మింగేశారు.. డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ తవ్వలేదు.. భూసేకరణ జరగలేదు.. ఇంత పచ్చి అబద్ధాలు ఎలా ఆడతారో అర్థం కావడం లేదు.. అంటూ బీఆర్ఎస్ నాయకుల తీరుపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష పాలమూరు ప్రాజెక్టు అయితే, షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ అని గుర్తు చేశారు. ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకటి శ్రీహరి, ఇలాంటి వాళ్ళని కలిసి రిజర్వాయర్ కోసం పట్టుబట్టడం జరిగింది అన్నారు. జిల్లా మంత్రి వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు లపై పదేపదే ఒత్తిడి తెచ్చి రిజర్వాయర్ సాధనకు కృషి చేశానని వెల్లడించారు. ప్రస్తుతం భూసేకరణకు 587 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం అంగీకరించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ విషయంలో తనతో పాటు పోరాటం చేసి సాధనకు కృషి చేసిన మంత్రి వాకిటి శ్రీధర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. గత ప్రభుత్వం ఆరాబాదు రాగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేసి 30 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందని వివరించారు. కానీ శ్రీనివాస్ గౌడ్ 90 శాతం పూర్తయిందంటూ, చిటికె వేస్తే నీళ్లు వస్తాయంట చెప్పడం వాళ్ళ అబద్ధాలకు, మోసపూరిత మాటలకు పరాకాష్ట అన్నారు. అందరి సహకారంతో ఈ రిజర్వాయర్ పూర్తయిందని, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన వెల్లడించారు.

## అక్షర పోరుతోనే అభ్యుదయం తెచ్చారు..

- లక్ష్మీదేవి పల్లి సాధనలో మీడియా కీలక పాత్ర..
- పాత్రికేయులకు మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసలు..





**తొలి అక్షరం/షాద్ నగర్,మే 24:** అక్షరపోరుతో అభ్యుదయం తెచ్చారు.. ఆది నుంచి అంతం వరకు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం పోరాడారు.. జలాశయ సాధనే ఆశయంగా ముందుకు సాగి నాయకులను అప్రమత్తం చేసి రిజర్వాయర్ సాధించిన ఘనత పాత్రికేయులకు దక్కుతుంది.. అని మంత్రి వాకిట శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాత్రికేయులను అభినందించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల తరపున సీనియర్ జర్నలిస్ట్ కేపీకి, అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా తరపున ఆంజనేయులు గౌడ్‌కు శాలువాతో సన్మానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మీడియా నిష్పక్షపాతంగా పనిచేసినప్పుడే ఇలాంటివి సాధ్యమవుతాయని పేర్కొన్నారు. లక్ష్మీదేవి పల్లి విషయంలో అలా పోరాడినందుకే సాధనవైపు పాలకులు ముందుకు సాగారని అన్నారు. ఎవరు తప్పు చేసినా, చివరికి మేము తప్పు చేసిన ప్రశ్నించే హక్కు మీడియాకు ఉందని, భవిష్యత్తులను ఇదే పట్టుదలతో, నియోజకవర్గ అభివృద్ధి ఆశయంగా పెట్టుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా రూపంలో జర్నలిస్టులు అందించిన కథనాలు లక్ష్మీదేవి పల్లిని వేగంగా ముందుకు నడిపించేలా చేశాయని వారు పేర్కొన్నారు. ఇలాంటి కృషి చేసిన మీడియా ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పాత్రికేయులు రంగనాథ్, శరత్, రాఘవేందర్ గౌడ్, లక్కాకుల రమేష్, సరాపు రమేష్, రంగనాథ్, శరత్, నరసింహారెడ్డి, ఆంజనేయులు గౌడ్, సాయి రెడ్డి, రాకేష్,వానరసి జగన్, మల్లికార్జున్, ధరంపాల్, షకీల్, రియాజ్, దర్శనం శంకర్, పాల్గొన్నారు.

## పదో తరగతి స్నేహం.. ఆపదలో అభయం.. వెంకటేష్ కుటుంబానికి బాసట

- స్నేహితుడి కుటుంబానికి అండగా తోటిమిత్రులు..
- మరణించిన స్నేహితుని వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం..



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** పరిగి మండలంలోనీ నాగిరెడ్డి పల్లి. గ్రామానికి చెందిన వెంకటేష్. ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఆపదలో వెంకటేష్ కుటుంబానికి అండగా మేమున్నామంటూ తోటి స్నేహితులు ముందుకు వచ్చారు. కేశంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1997/1998 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు అందరూ కలిసి వెంకటేష్ కుటుంబ సభ్యులకు 20000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ..పదో తరగతి చదువుకున్న బ్యాచ్ మొత్తానికి ఎవరైనా ఆర్థిక ఇబ్బందులు ఏర్పడితే తమ వంతు సాయం ఉంటుందని అన్నారు.వెంకటేష్ కుటుంబ సభ్యులు పదో తరగతి చదువుకున్న స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు పదో తరగతి స్నేహితులు పాల్గొన్నారు.

## గంగకు మోక్షం కలిగించిన శంకరుడు

- లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ భూసేకరణకు 587 కోట్లు కేటాయించడం హర్షణీయం
- షాద్ నగర్ జేపీసీ అధ్యక్షుడు జనార్ధన్
- జేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం, ప్రాంత రైతుల ప్రయోజనాల నిమిత్తం లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టుకు రూపకల్పన దిశగా తెలంగాణ ప్రభుత్వం 587 కోట్ల రూపాయలను భూసేకరణకు కేటాయించడం ఎంతో గొప్ప విషయమని షాద్ నగర్ జెఏసి హర్షం ప్రకటించింది. ఆదివారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ను జేఏసీ నాయకులు అధ్యక్షులు జనార్ధన్, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, బాలరాజు, నర్సింలు, టిఎన్జీవో అధ్యక్షుడు శ్రీనివాస్, అర్జున్ కుమార్, సిద్ధార్థ, రాము, శివకుమార్ తదితరులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలుసుకొని శాలువాతో సత్కరించారు. ప్రాంత ప్రయోజనాల కోసం ఇంత గొప్ప నిర్ణయం తీసుకొని ప్రభుత్వ పెద్దలకు ఎప్పటికప్పుడు ఒత్తిడి తీసుకొస్తూ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం కష్టపడ్డ తీరు తాము మర్చిపోలేము అని వీర్లపల్లి శంకర్ కు ఎంతో సహకారం అందించిన అన్ని వర్గాలకు ప్రజాసంఘాలకు పాలమూరు అధ్యయన వేదిక తదితర సంఘాలకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం మొదలయ్యే వరకు కృత నిశ్చయంతో ప్రభుత్వానికి తోడుండి కార్యక్రమాన్ని దిగ్విజయవంతంగా పూర్తి చేయాలని జనార్ధన్ ఎమ్మెల్యేను కోరారు. గత 12 ఏళ్లుగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కోసం ఎన్నో ప్రయత్నాలు జరిగాయని ఎన్నో పోరాటాలు జరిగాయని చివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తదితరుల చొరవతో ఈ ప్రాజెక్టుకు ఒక రూపకల్పన చేశారని అభినందించారు.

# కెసిఆర్ మోసం చేశాడు.. మేం న్యాయం చేస్తాం..

**పాలమూరు ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం..**

**ఎమ్మెల్యే శంకర్ కృషితోనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు నిధులు..**

**భూసేకరణ వెంటనే మొదలవుతుంది..**

**గత ప్రభుత్వం పూర్తిగా ద్రోహం చేసింది..**

**రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ వాకిటి శ్రీహరి..**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం**

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 24:** పాలమూరు ప్రాజెక్టు పేరు చెప్పి రెండుసార్లు ఘనవిజయం సాధించి తరువాత మాట తప్పి కెసిఆర్ పాలమూరు ప్రజలకు ద్రోహం చేశాడు.. కానీ పాలమూరు బిడ్డగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరుకు న్యాయం చేస్తాడు.. పాలమూరు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేస్తాం.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కలను సాకారం చేస్తాం.. అని రాష్ట్ర క్రీడలు, పాడి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయకపోతే ఏ నాయకుడైనా జీవితంలో ఏదో ఒకటి కోల్పోయినట్లే అని స్పష్టం చేశారు. కెసిఆర్ కు అడ్రస్ లేకపోయినా పాలమూరు జిల్లాలో ప్రాజెక్టు పూర్తి చేస్తాడని నమ్మి గెలిపించారని, కానీ కేవలం తమ అవినీతి కోసం ఈ ప్రాజెక్టును వాడుతున్నారని ఆరోపించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 21 స్టేజీలు నీళ్లు దిగుమతి చేసుకుంటామంటూ కేవలం 18 స్టేజీలకు పరిమితం చేశారని, 58 వేల కోట్లు మంజూరు అయితే కేవలం 28 వేల కోట్లు మాత్రమే ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేశారని విమర్శించారు. ప్రజా సంక్షేమం విషయంలో ఎవరు తప్పు చేసినా ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంటుందని, చివరికి తాము తప్పు చేసిన ప్రశ్నించాలని గుర్తు చేశారు. పాలమూరు ప్రాజెక్టు విషయంలో శంకర్ తో కలిసి సీఎంను కలవడం, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలవడం, అనుకున్నది సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. బోర్లు వేసిన చుక్క నీరు రాని స్థితిలో ఉన్న పాలమూరుకు ప్రాజెక్టు అవసరం ఎంతగానో ఉందని అన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో కలెక్టరేట్లలో సమావేశాల అనంతరం చర్చించి ప్రాజెక్టు విషయంలో ముందడుగు వేస్తామని స్పష్టం చేశారు. భూసేకరణ నిర్వహించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ విషయంలో వీర్లపల్లి శంకర్ పట్టుదలతో ఉన్నాడని, సీఎం కూడా దీనిని వదిలిపెట్టడని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతి లేకుండా, భూసేకరణ లేకుండా



ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి నిధులు దుర్వినియోగం చేశారని గత ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. కాలేశ్వరం కోట్లు ఖర్చుపెట్టిన గత ప్రభుత్వం పాలమూరును ఎందుకు విస్మరించిందో యువత ప్రశ్నించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. **జనగణనతో కొత్త వెలుగు..** జనగణన, కులగణన కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రజల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే పింకు మీడియా తమపై దుష్ప్రచారాలు చేస్తుందని, ఇలాంటివి నమ్మవద్దని శిక్షించారు. గతంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందని, ఈవిడత ప్రతి నియోజకవర్గానికి మరో రెండు వేల ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందమోహన్, చెంది తిరుపతి రెడ్డి, పి.రఘు, కృష్ణారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నందిగామ మండలంలో మహిళా సాధికారతే లక్ష్యం

**• మహిళా వారోత్సవాలను విజయవంతం చేయండి • మండల ప్రజలకు డీఆర్డీఏ ఏపీఎం భగవంతు పిలుపు**

**తొలి అక్షరం/నందిగామ, మే 24:** మహిళా సంఘాల ఆర్థిక శక్తిని చాటిచెప్పేలా, మహిళల్లో నూతన ఆత్మవిశ్వాసాన్ని నింపేలా వారోత్సవాలు సాగాలి అని నందిగామ మండల డీఆర్డీఏ ఏపీఎం భగవంతు పిలుపునిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుంచి 31 వరకు నందిగామ మండలంలో నిర్వహించనున్న మహిళా వారోత్సవాల ను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. మహిళా సాధికారత, సామాజిక భద్రత, ఆర్థిక స్వావలంబన, విద్యా పురోగతి మరియు జీవనోపాధి పెంపొందించడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని ఏపీఎం భగవంతు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలకు చేరువ చేయడంలో ఈ వారోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. **మే 25న ప్రారంభం & సంక్షేమం** గ్రామాల్లో నూతనంగా నిర్మించిన మహిళా సంఘ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల ప్రారంభోత్సవం. అర్హులైన స్వయం సహాయక సంఘాల మహిళలకు 'ఇందిరమ్మ మహిళా శక్తి' చీరల పంపిణీ మరియు జిల్లా స్థాయి లోన్ మేళాలు నిర్వహించనున్నారని తెలిపారు. **మే 26న చైతన్యం & భద్రత:** మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న 553 ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించనున్నారని . అదేవిధంగా, బాల్య వివాహం – బతుకు ఆగం నినాదంతో సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపడతారన్నారు. **మే 27న చట్టాలపై అవగాహన:** మహిళా భద్రతపై ప్రత్యేక సదస్సులు, పోష్ చట్టంపై అవగాహన కల్పిస్తూ ఎల్.సి లు, ఐ.సి లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నరు. **మే 29 పారిశ్రామిక ప్రోత్సాహం:** మహిళా పారిశ్రామికవేత్తల కోసం కొత్త ఇన్క్యుబేటర్ కార్యక్రమం, మానవ అక్రమ రవాణా నిరోధక విధానం ఆవిష్కరణ మరియు మహిళా సంఘాల జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్. **మే 30 అక్షరాస్యత & అభివృద్ధి:** అంగన్‌వాడీల్లో అమ్మ మాట – అంగన్‌వాడీ బాట, చిన్నారులకు యూనిఫార్మ్ పంపిణీ మరియు అమ్మకు అక్షరమాల కార్యక్రమ విజయోత్సవాలు. మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, మండల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ వారోత్సవాలను నందిగామ మండలంలో ఒక నమూనాగా నిలపాలని ఏపీఎం భగవంతు కోరారు.



# సుడా, జిల్లా గ్రంథాలయాల ద్వారా మెరుగైన సేవలు

**కార్యకర్తల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదు**

**సంక్షేమ పథకాలను గ్రామ, గ్రామానికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు**

**జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు**


**మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం కొనసాగింపు**

**ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**సుడా, జిల్లా గ్రంధాలయ చైర్మన్ లకు నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**తొలి అక్షరం/ఖమ్మం మే 24:** కష్టకాలంలో సైతం అండగా నిలిచిన కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబాలకు ఆదివారం నిర్వహించిన అభినందన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... నాయకులకు పదవులు వచ్చినప్పుడు కార్యకర్తలు చూపుతున్న ఆనందం పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సమరానికి ముందే గ్రంథాలయ ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, జనగాం ప్రాంతాలు ఆ ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజలపై అత్యంత ప్రభావం చూపే సంస్థ గ్రంథాలయమని, అలాంటి సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు. సుడా, జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేయాలని సూచించిన ఆయన, ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు తప్పనిసరిగా అందిస్తారని అన్నారు. 2014 నుంచి 2023 వరకు రెండు పర్యాయాలు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభివృద్ధి






కోసం సాధించుకున్నామని, గత పాలకులు ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్రాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాటం చేశారని, ఆ పోరాటం చేసిన ఒక్క కార్యకర్తను కూడా మర్చిపోమని అన్నారు. యువజన విభాగం, మహిళా కమిటీలు, మండల నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో 55 రూపాయలు ఉన్న సన్న బియ్యాన్ని కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడత ఇండ్ల మంజూరుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నా మని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మహిళలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి 550 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని, పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టబోతున్నామని తెలిపారు. జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని, 5 లక్షల బీమా సహాయం రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు. గ్రామ గ్రామానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు అందిస్తామని, కార్యకర్తలు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులకు నేడు సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు రావడం సంతోషకరమని అన్నారు. నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తే రాష్ట్ర నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుందని చెప్పారు. పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు పదవి రావడం



తనకు వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని, ఖమ్మం నగరంతో పాటు పరిసర మండలాల అభివృద్ధికి సుడా ద్వారా మరిన్ని నిధులు తీసుకురావాలని సూచించారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. డిప్యూటీ సీఎం, మంత్రి, ఖమ్మం ఎంపీ, సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాన్పూర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో హైడ్రామా.. ఆయుధాలతో కమిషనరేట్‌ను ముట్టడించిన జవాన్లు, కారణం ఇదే..

న్యూఢిల్లీ : తన తల్లికి జరిగిన ఘోర వైద్య నిర్లక్ష్యంపై కాన్పూర్ పోలీసులు స్పందించకపోవడంతో ఒక ఐటీబీపీ జవాన్‌కు మద్దతుగా దాదాపు 50 మంది సాయుధ జవాన్లు కాన్పూర్ పోలీస్ కమిషనరేట్‌కు భారీ వాహనాల్లో చేరుకున్నారు. సదరు జవాన్ తల్లికి తప్పుడు ఇంజెక్షన్ ఇవ్వ డం వల్ల ఆమె కుడి చేయి దెబ్బతిని చివరకు వైద్యులు దాన్ని తొలగించాల్సి వచ్చింది. న్యాయం కోసం జవాన్ తన తల్లి తెగిపడిన చేతిని ఐస్ బాక్స్‌లో పెట్టుకుని పోలీసు స్టేషన్ వెళ్లినా ఫలితం లేకుండా పోయింది. పైగా సద రు ఆసుపత్రిని వెనకేసుకొచ్చేలా పోలీసుల తీరు ఉండటంతో జవాన్లు రంగంలోకి దిగారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ పోలీస్ కమిష నరేట్‌లో శనివారం (మే 23) హైడ్రామా చోటు చేసుకుంది. దేశ సరిహద్దులను కాపాడే ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ చెందిన దాదాపు 50 మంది సాయుధ జవాన్లు ట్రక్కులు, జిప్సీ వాహనాలలో కాన్పూర్ పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించారు. అత్యాధునిక ఆయుధాలు ధరించిన ఈ జవాన్లు గంటకు పైగా కమిషనరేట్ ప్రాంగణంలోని ప్రతి గదికి వెళ్లటం స్థానిక పోలీసులలో తీవ్ర ఆందోళన కలిగించింది. తమ సహచర జవాన్‌కు జరిగిన తీవ్ర అన్యాయం, స్థానిక పోలీసుల ఉదాసీనతపై నిరసనగా వారు ఈ రకంగా కమిషనరేట్‌ను ముట్టడించినట్లు తెలిసింది.



వివరాల్లోకి వెళితే.. మహారాజ్‌పూర్‌లోని 32వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వికాస్ సింగ్ అనే ఐటీబీపీ జవాన్ తల్లి నిర్మలా దేవి మే 13న తీవ్ర శ్వాసకోశ సమస్యలతో బాధపడటంతో తాట్మిల్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స సమయంలో వైద్యులు ఆమె చేతికి క్యాన్యులా అమర్చిన కొద్దిసేపటికే ఆమె చేయి నల్లగా మారిపోయి తీవ్రమైన వాపు వచ్చింది. ఇన్ఫెక్షన్ శరీరం మొత్తం పాకకుండా ఉండేందుకు మే 17న బిథూర్ రోడ్డులోని మరొక ఆసుపత్రి వైద్యులు ఆమె కుడి చేతిని పూర్తిగా తొలగించాల్సి వచ్చింది. వైద్యుల తప్పుడు ఇంజెక్షన్, తీవ్ర నిర్లక్ష్యం వల్లే తన తల్లి చేయి కోల్పోయిందని జవాన్ వికాస్ సింగ్ ఆరోపించారు. ఈ దారుణంపై స్థానిక రైల్ బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో జవాన్ వికాస్ సింగ్ తన తల్లి తెగిపడిన చేతిని ఒక ఐస్ కంటైనర్‌లో భద్రపరిచి న్యాయం కోసం మూడు రోజుల పాటు కాన్పూర్ లోని వివిధ పోలీస్ కార్యాలయాల చుట్టూ తిరిగాడు. దీంతో పోలీస్ కమిషనర్ రఘుబీర్ లాల్ స్పందించి సీఎంవో విచారణకు ఆదేశించారు. అయితే శుక్రవారం వైద్య అధికారులు సమర్పించిన నివేదిక సదరు ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాన్ని, తప్పు చేసిన వైద్యులను వెనుకేసుకొచ్చే విధంగా ఉందని వికాస్ సింగ్, ఇతర ఐటీబీపీ జవాన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే శనివారం ఉదయం ఐటీబీపీ కమాండెంట్ గౌరవ్ ప్రసాద్, కానిస్టేబుల్ వికాస్ సింగ్‌తో కలిసి కమిషనర్‌ను కలవడానికి రాగా.. వారికి మద్దతుగా సాయుధ జవాన్లు భారీగా తరలివచ్చారు. దీంతో దిగివచ్చిన ఉన్నతాధికారులు గతంలో ఇచ్చిన వైద్య నివేదికను పక్కనబెట్టి.. పోలీస్ అధికారులు, ఐటీబీపీ ప్రతినిధులు, సీఎంవో నామినేట్ చేసిన వైద్యులతో కూడిన మరో ఉమ్మడి దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేస్తూ తక్షణ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇది ముట్టడి కాదని, ముందస్తు అనుమతితోనే తాము వచ్చామని వికాస్ సింగ్, అడిషనల్ కమిషనర్ విపిన్ కుమార్ మీడియాకు వివరించారు. ఇదే ఆసుపత్రిలో గతంలో ఒక ఐటీబీపీ మహిళా కానిస్టేబుల్, ఒక ఇన్‌స్పెక్టర్ కూడా వైద్య నిర్లక్ష్యంతో మరణించారని ఐటీబీపీ లైజన్ ఆఫీసర్ అర్పిత్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. కాగా, సంచలనంగా మారింది.

# బీజేపీలో చేరిన కొద్దిరోజులకే రాఘవ్ చద్దాకు కీలక పదవి.. రాజ్యసభ పిటిషన్ల కమిటీ చైర్మన్‌గా నియామకం



న్యూఢిల్లీ :ఆమ్ ఆద్మీ పార్టీకి గుడ్‌బై చెప్పి భారతీయ జనతా పార్టీలో చేరిన ప్రముఖ యువ నేత, ఎంపీ రాఘవ్ చద్దాకు పార్లమెంటులో కీలక పదవి దక్కింది. రాజ్యసభలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన పిటిషన్ల కమిటీ చైర్మన్‌గా ఆయనను నియమిస్తూ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మరో తొమ్మిది మంది ఎంపీలకు కూడా ఈ ప్యానెల్‌లో స్థానం దక్కింది. మరి ఆ 9 మంది ఎంపీలు ఎవరో మనం ఇప్పుడు తెలుసు దామా. ఇటీవలే బీజేపీలో చేరుతూ.. సంచలన నిర్ణయం తీసుకున్న రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దాకు పార్లమెంటులో కీలక బాధ్యతలు దక్కాయి. రాజ్యసభ పిటిషన్ల కమిటీ ఛైర్మన్‌గా రాఘవ్ చద్దా నియమితులయ్యారు. ఈ మేరకు ఎగువ సభ కమిటీని పునర్వ్యవస్థీకరిస్తూ రాజ్యసభ చైర్మన్, భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. మే 20వ తేదీ నుంచి ఈ నియామకం అమల్లోకి వచ్చినట్లు పార్లమెంటరీ సెక్రటేరి యట్ వెల్లడించింది. ఆమ్ ఆద్మీ పార్టీని వీడి అధికార భారతీయ జనతా పార్టీలో చేరిన కొద్ది రోజులకే చద్దాకు ఈ కీలక పదవి దక్కడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరిం చుకుంది. 10 మంది సభ్యులతో ప్యానెల్ పునర్వ్యవస్థీకరణ.. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈ ప్రతిష్టాత్మక కమిటీని పునర్వ్య వస్థీకరిస్తూ రాఘవ్ చద్దాతో పాటు మరో 9 మంది ఎగువ సభ సభ్యులను ఈ ప్యానెల్‌కు నామినేట్ చేశారు. ఈ నూతన కమిటీలో హర్ష్ మహాజన్, గులాం అలీ, శంభు శరణ్ పటేల్, మయాంక్ కుమార్ నాయక్, మస్తాన్ రావు యాదవ్ బీధా, జేబీ మాథర్ హిషాం, సుభాశిష్ ఖుంటియా, రంగ్‌వ్రా నర్జారీ సంతోష్ కుమార్ పిలు చోటు దక్కించు కున్నారు. ఆప్‌కు భారీ షాక్.. కమలం గూటికి ఏడుగురు ఎంపీలు.. ఈ నియామకానికి కొన్ని రోజుల ముందే ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని పెద్ద షాక్ తగిలింది. రాఘవ్ చద్దాతో పాటు మరో ఆరుగురు కీలక రాజ్యసభ సభ్యులు ఆప్‌ను వీడి అధికార బీజేపీలో చేరారు. కమలం తీర్థం పుచ్చుకున్న వారిలో సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, స్వాతి మలివాల్, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ, రాజిందర్ గుప్తా, మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ఉన్నారు. ఈ సామూహిక వలసలతో రాజ్యసభలో ఆప్ బలం కేవలం 3 స్థానాలకు పడిపోయింది. రాజ్యసభలో మారిన బలాబలాలు.. ఈ ఏడుగురు ఎంపీల చేరికతో రాజ్యసభలో అధికార ఎన్డీఏ కూటమి బలం మరింత పెరిగింది. ఇదివరకు ఎగువ సభలో బీజేపీ ఒంటరి బలం 106 స్థానాలుగా ఉండగా.. తాజా పరిణామాలతో ఆ సంఖ్య 113కి చేరింది. అదేవిధంగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి బలం 141 నుంచి 148 స్థానాలకు పెరిగింది. ప్రస్తుత ఏడాది చివరి నాటికి రాజ్యసభలో మరో 30 కి పైగా స్థానాలు ఖాళీ కానున్నాయి. రాబోయే ఎన్నికల్లో కనీసం మరో ఐదు స్థానాలను గెలుచుకోవడం ద్వారా.. ఎగువ సభలో బిల్లుల ఆమోదానికి అత్యంత కీలకమైన టూ బై థర్డ్ మెజార్టీ అయిన 163 స్థానాలకు వీలైనంత దగ్గరగా చేరవచ్చని అడుగులు వేస్తోంది.

# 'ఈసారి గోవధ వద్దు': బక్రీద్ పండుగ వేళ అస్సాం ఈద్ కమిటీల సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ :రాష్ట్రంలో మత సామరస్యాన్ని పటిష్టం చేస్తూ అస్సాంలోని ముస్లిం మత పెద్దలు, ఈద్ కమిటీలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాయి. రాబోయే బక్రీద్ పండుగ వేళ గోవుల బలికి పూర్తిగా దూరంగా ఉండాలని.. స్థానిక హిందూ సమాజ సెంటిమెంట్లను గౌరవించాలని ముస్లిం సోదరులకు పిలుపునిచ్చాయి. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ శనివారం రోజు చేసిన అప్పీల్‌కు మద్దతుగా.. చట్టపరిధిలోనే పండుగ జరుపుకోవాలంటూ ధుబ్రి ఈద్గా కమిటీ జారీ చేసిన ఈ సరికొత్త మార్గదర్శకాల పూర్తి వివ రాలు మీకోసం. రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని అసోంలోని పలు ఈద్ కమిటీలు అత్యంత కీలకమైన నిర్ణయాన్ని తీసుకున్నాయి. పండుగ వేళ మత సామర స్యాన్ని కాపాడటం, స్థానిక సెంటిమెంట్లను గౌరవి ంచడమే ధ్యేయంగా.. ఈసారి కుర్బానీ సమయాల్లో గోవధకు పూర్తిగా



దూరంగా ఉండాలని ముస్లిం సోదరులకు పిలుపు నిచ్చాయి. దాదాపు 35 శాతం ముస్లిం జనాభా కలిగిన అస్సాం రాష్ట్రంలో.. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈద్ కమిటీలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి అప్పీల్ చేయడం విశేషం. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ శనివారం చేసిన ప్రత్యేక విజ్ఞప్తికి మద్దతుగా ఈద్ కమిటీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. చట్టాన్ని గౌరవించండి.. సెంటిమెంట్లని కాపాడండిఅస్సాంలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ధుబ్రి జిల్లాకు చెందిన 'ధుబ్రి టౌన్ ఈద్గా కమిటీ' శుక్రవారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. బక్రీద్ పండుగను చట్టబద్ధంగా, సామాజిక బాధ్యతతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని నివాసితులను కోరింది. అస్సాం ప్రభుత్వం తీసుకొచ్చిన 'క్యాటిల్ ప్రిజర్వేషన్ యాక్ట్' (పశువుల సంరక్షణ చట్టం) ప్రకారం రాష్ట్రంలో గోవధ పూర్తిగా నిషేధించబడిందని కమిటీ గుర్తు చేసింది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష వంటి కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఈ సందర్భంగా ధుబ్రి టౌన్ ఈద్గా కమిటీ అధ్యక్షుడు ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. "ఈ పండుగ వేళ గోవులను బలి ఇవ్వకూడదని మేము ఏకగ్రీవంగా నిర్ణయించాం. ఇస్లాం ధర్మంలో కేవలం ఆవులను మాత్రమే బలి ఇవ్వాలని లేదు.

# బంకీపూర్ నుంచి ప్రశాంత్ కిషోర్ పోటీ.?

పాట్నా: బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఖాళీ చేసిన బంకీపూర్ నియోజకవర్గం ఉప ఎన్నికలో జన్ సురాజ్ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. బంకీపూర్‌లో బీజేపీని ఓడిచే సామర్థ్యం జన్‌సురాజ్‌కే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జన్ సురాజ్ పార్టీ 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి 238 సీట్లలో పోటీ చేసింది. అయితే ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. అధికార ఎన్డీయే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి ఎన్నికలకు ముందు పథకాల పేరుతో ఒక్కో మహిళకు రూ.10,000 చొప్పున ఇవ్వడం ఎన్నికల ఫలితాలను దెబ్బతీసిందని ఎన్నికల ఫలితాల అనంతరం ప్రశాంత్ కిషోర్ విశ్లేషించారు.
బంకీపూర్‌ను వదులుకున్న నితిన్ నబిన్‌బీజేపీకి దశాబ్దాలుగా కంచుకోటగా ఉన్న బంకీపూర్ నియోజకర్గం నుంచి గతం అసెంబ్లీ ఎన్నికల్లో నితిన్ నబిన్ పోటీ చేసి వరుసగా ఐదోసారి విజయం సాధించారు. ఆర్జేడీపై 50,000 ఓట్ల ఆధిక్యంలో ఆయన గెలుపొందగా, జన్ సురాజ్ పార్టీ మూడో స్థానంలో నిలించింది. గత జనవరిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్



నబిన్ ఎన్నికయ్యారు. అనంతరం రాజ్యసభకు ఎన్నిక కావడంతో గత నెలలో బంకీపూర్ నియోజకవర్గానికి ఆయన రాజీనామా చేశారు. దీంతో బంకీపూర్‌లో ఆరు నెలల్లోపు ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. బంకీపూర్ నుంచి పీకే పోటీ? బంకీపూర్ నియోజకవర్గం నుంచి జన్ సురాజ్ పోటీ చేస్తుందని ప్రకటించిన ప్రశాంత్ కిషోర్ .. ఆ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలపై నేరుగా సమాధానం ఇవ్వలేదు. దీనిపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పార్టీ సంస్థాగత పనులపై దృష్టి సారించేందుకే తాను గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదని, పార్టీ సమష్టి నిర్ణయానికే తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. పీకేను జనం కోరుకుంటున్నారు.. కాగా, జన్ సురాజ్ బిహార్ అధ్యక్షుడు మనోజ్ భారతి మాట్లాడుతూ, నితిన్ నబిన్ జాతీయ అధ్యక్షుడు కావడంతో బంకీపూర్ నియోజ కవర్గం ఇప్పుడు వీవీఐపీ సీటుగా మారిం దన్నారు. దీంతో బీజేపీ కూడా శక్తివంచన లేకుండా గెలిచేందుకు ప్రయత్నిస్తుందని, జన్ సురాజ్ నుంచి గట్టి నేతను నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. గత 20 రోజులుగా నియోజకవర్గం ప్రజలతో మాట ్లాడుతున్నామని, ప్రశాంత్ కిషోర్‌ను తమ అభ్యర్థిగా చూడాలని అన్నారు.

# డీఎంకే కష్టకాలంలో ఆదుకున్నాం.. ఉదయనిధికి కాంగ్రెస్ కౌంటర్

తమిళనాడు:తమిళనాడులో డీఎంకే వల్లే కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారని, విజయ్ సారథ్యంలోని టీవీకేతో చేతులు కలిపి తమకు వెన్నుపోటు పొడిచిందని ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ తిప్పికొట్టింది. డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా తమ పార్టీ వెన్నంటే ఉందని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. శివకాశీ: తమిళనాడులో డీఎంకే వల్లే కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారని, విజయ్ సారథ్యంలోని టీవీకేతో చేతులు కలిపి తమకు వెన్నుపోటు పొడిచిందని ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ తిప్పికొట్టింది. డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా తమ పార్టీ వెన్నంటే ఉందని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ ఆదివారం నాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. 'డీఎంకే కష్టకాలంలో ఉన్నప్పుడల్లా కాంగ్రెస్ అండగా నిలిచింది. వాళ్లు మైనారిటీలో ఉన్న ప్పుడు మేము బయటే వేచిచూసాం. ఉదయనిధి వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు' అని మాణిక్యం ఠాగూర్



అన్నారు. సెక్యులర్ అలయెన్స్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, డీఎంకే, అన్నాడీఎంకే మధ్య రాజకీయ పొత్తు కోసం బీజేపీ మధ్యవర్తిత్వానికి ప్రయత్నించడం కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకమని అన్నారు. బీజేపీతో ఎలాంటి అవగాహనను కాంగ్రెస్ సహించే ప్రసక్తే లేదన్నారు. బీజేపీ వరుస విజయాలపై..బీజేపీ వరుస విజయాలకు కాంగ్రెస్సే కారణమంటూ ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత తిరునావుక్కరసు తప్పుపట్టారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ కూటమిలో డీఎంకే కూడా ఉన్నప్పుడు బీజేపీ విజయాలకు డీఎంకే కూడా కారణమవుతుందని అన్నారు. 'డీఎంకే మిత్రులు ఒక విషయం గ్రహించాలి. ఇప్పుడు ఎవరికి వారు తమ మార్గంలో వేర్వేరు పొత్తుల్లో కొనసాగుతున్నాం. పరుషపదజాలంతో విమర్శించుకునే బదులు మనమంతా కలిసి ప్రజల సంక్షేమం కోసం పనిచేద్దాం' అని ఆయన సూచించారు.

# అన్ని దేశాల్లోనూ మూర్ఖులు ఉంటారు'.. యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో

అమెరికా:భారతీయులు, భారతీయ అమె రికన్లపై జరుగు తున్న జాత్యహంకార దాడులు, వ్యాఖ్యలపై అమెరికా టాప్ డిప్లొమాట్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో కీలక వ్యాఖ్యలు చేశారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్ వచ్చిన ఆయన, న్యూఢిల్లీలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కలిసి నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ విషయమై స్పందించారు. ప్రపంచంలో ప్రతి దేశంలోనూ మూర్ఖులు ఉంటారని, అటువంటి వారు చేసే వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం లేదని ఆయన కొట్టిపారే ారు. భారతీయులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న జాత్యహంకార పూరిత వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు రూబియో సమాధానమిస్తూ.. 'ఆన్‌లైన్‌లో లేదా ఇతర చోట్ల కొందరు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారు. ఎందుకంటే ప్రపంచంలోని ప్రతి దేశంలోనూ మూర్ఖులు ఉంటారు. అమెరికాలోనే కాదు, ఇక్కడ కూడా అలాంటి వారు ఉండవచ్చు. వారు ఎప్పుడూ ఇలాంటి పిచ్చి కామెంట్లు చేస్తూనే



ఉంటారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలను మేము చాలా తీవ్రంగా పరిగణిస్తాం.'అన్నారు. అమెరికా ఎప్పు డూ అందరినీ సమానంగా ఆహ్వానించే దేశమని, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వల్లనే అమెరికా సంస్కృతి మరింత సుసంపన్నమైందని ఆయన గుర్తుచే శారు. అమెరికా జీవన విధానంలో కలిసిపోయిన భారతీయులు ఆ దేశ అభివృద్ధికి ఎంతో సహకరించారని కొనియాడారు. కొత్త వీసా నిబంధనలపై స్పష్టత:అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తున్న వలసదారులు శాశ్వత నివాసం (గ్రీన్ కార్డ్/పర్మనెంట్ రెసిడెన్సీ) కోసం దరఖాస్తు చేసుకోవాలంటే, ముందుగా దేశం విడిచి వెళ్లి విదేశాల నుంచి దరఖాస్తు చేసుకోవాలనే కొత్త యూఎస్ విధానంపై కూడా రూబియో స్పందించారు. భారత్‌ను ఉద్దేశించినవి కావు: ఈ మార్పులు కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని చేసినవి కావని, తమ వలస విధానాన్ని ఆధునీకరించే ప్రక్రియలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. వలసల సంక్షోభం: గత కొన్ని సంవత్సరాలుగా అమెరికాలోకి దాదాపు 2 కోట్ల మందికి పైగా అక్రమంగా ప్రవేశించారని, ఆ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకే ఈ సంస్కరణలు తెచ్చామని చెప్పారు. ఎవరు, ఎప్పుడు, ఎంతమంది దేశంలోకి రావాలనే దానిపై వ్యవస్థను క్రమబద్ధీకరిస్తున్నట్లు తెలిపారు .భారత్-అమెరికా వ్యూహాత్మక బంధం :ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్, అమెరికాల మధ్య వ్యూహాత్మక సంబం ధాలు బలంగా పునరుద్ఘాటించారు.

# బెంగాల్ మహిళలకు బంపరాఫర్.. జూన్ 1 నుంచి ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం

న్యూఢిల్లీ :మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కేటగిరీల ప్రభుత్వ బస్సుల్లో జూన్ 1వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తూ సీఎం సువేందు అధికారి సర్కార్ సంచలన నోటిఫికేషన్ విడుదల చేసింది. లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులు జారీ చేసే ప్రక్రియతో పాటు.. అప్పటి వరకు ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డుల ద్వారా ప్రయాణించేందుకు అనుమతించిన ఈ చారిత్రాత్మక పథకం పూర్తి వివరాలు మీకోసం. మహిళా సాధికారతను పెంపొందించడం, ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల ప్రభుత్వ రవాణా సంస్థల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక పథకం జూన్ 1వ తేదీ నుంచే అమల్లోకి రానుంది. మహిళలకు ప్రజా రవాణాను మరింత



సులభతరం చేయడం, వారి ప్రయాణ ఖర్చులను తగ్గించడమే ధ్యేయంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ వెల్లడించింది. దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్‌ను మే 21వ తేదీన విడుదల చేసింది. అన్ని కేటగిరీల బస్సులకూ వర్తింపు..రవాణా శాఖ జారీ చేసిన మార్గద ర్శకాల ప్రకారం.. ఈ ఉచిత ప్రయాణ సదు పాయం కేవలం స్థానిక బస్సులకే పరిమితం కాదని.. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అన్ని రకాల సర్వీసులకు ఇది వర్తిస్తుందని చెప్పింది. అలాగే తక్కువ దూరం ప్రయాణించే లోకల్ రూట్లతో పాటు సుదూర ప్రాంతాలకు వెళ్లే లాంగ్ రూట్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణి ంచవచ్చని పేర్కొంది. ప్రభుత్వ పరిధిలోని వివిధ కేటగిరీలకు చెందిన అన్ని పబ్లిక్ సర్వీస్ బస్సులకూ ఈ పథకం వర్తిస్తుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఉచిత బస్సు ప్రయాణానికి అవసరమైన పత్రాలివే.. ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయ డానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక డిజిటల్ మెకానిజంను తీసుకురానుంది. లబ్ధిదారులైన మహిళలకు క్యూఆర్ కోడ్, ఫోటో, పేరుతో కూడిన ఒక ప్రత్యేక 'స్మార్ట్ కార్డ్'ను జారీ చేస్తారు. ఈ స్మార్ట్ కార్డ్ కావాలనుకునే మహి ళలు తమ పరిధిలోని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (బీడీఓ) లేదా సబ్-డివిజనల్ ఆఫీసర్ (ఎస్‌డీఓ) కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకో వాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు లబ్ధిదారురాలి తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు ఓటరు గుర్తింపు కార్డు లేదా ఉపాధి హామీ జాబ్ కార్డు, లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా పాన్ కార్డు, లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు అదీ లేదంటే భారతీయ పాస్‌పోర్ట్, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ఫోటోతో గుర్తింపు కార్డు ఉండాలి.

# 'ఆ మూడు దేశాలకు వెళ్లకండి': భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం అత్యవసర హెచ్చరిక

ఆఫ్రికా: ఆఫ్రికా ఖండంలో ఎబోలా వైరస్ మహమ్మారి మళ్లీ కోరలు చాస్తుండటంతో ప్రపంచ దేశాలు అప్రమత్తమయ్యాయి. ముఖ్యంగా కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాలలో వైరస్ వ్యాప్తి ఆందోళనకరంగా మారడంతో.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. ఈ క్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో.. భారత పౌరులు ఎవరూ కూడా ఆయా దేశాలకు అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని కేంద్ర ప్రభుత్వం అత్యవసర హెచ్చరికను జారీ చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం. ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల్లో ప్రాణాంతక ఎబోలా వైరస్ అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం తమ పౌరుల రక్షణ కోసం కీలకమైన హెచ్చరికలు జారీ చేసింది. ఎబోలా తీవ్రత ఎక్కువగా ఉన్న డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు భారతీయులు వెళ్లకూడదని కేంద్ర ప్రభుత్వం గట్టిగా విజ్ఞప్తి చేసింది. అత్యవసరం అయితేనే వెళ్లాలని.. అందులోనూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ఆరోగ్య ప్రకటనను విడుదల చేసింది.
ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి నియంత్రణ




దాటిపోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)తో పాటు ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ సంయుక్తంగా దీనిని అంతర్జాతీయ అత్యవసర పరిస్థితిగా ప్రకటించాయి. ఇంటర్నేషనల్ హెల్త్ రెగ్యులేషన్స్ (ఐహెచ్ఆర్-2005) ప్రకారం.. 2026 మే 17వ తేదీన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్'గా గుర్తించింది. ఈ అంతర్జాతీయ హెచ్చరికల నేపథ్యంలోనే భారత్ కూడా అప్రమత్తమై.. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ప్రయాణ ఆంక్షల అడ్వైజరీని తీసుకొచ్చింది. ప్రస్తుతం ఆయా దేశాలలో నివసిస్తున్న భారతీయ పౌరులు కూడా అత్యంత అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. వైరస్ బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని, స్థానిక ప్రభుత్వాలు, ఆరోగ్య అధికారులు జారీ చేసే మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. సరిహద్దుల్లో నిఘా తీవ్రం. .ప్రస్తుతం ఆఫ్రికాలో వ్యాప్తి చెందుతున్న ఎబోలా రకాల్లో ఒకటైన 'బుండిబుగ్యో వైరస్' వ్యాప్తిని అరికట్టేందుకు డబ్ల్యూహెచ్ఓ మే 22వ తేదీన సరికొత్త తాత్కాలిక సిఫార్సులను జారీ చేసింది. దీని ప్రకారం.. అంతర్జాతీయ సరి హద్దు తనిఖీ కేంద్రాల వద్ద వ్యాధి నిఘాను, స్క్రీనింగ్‌ను భారీగా పెంచాలని అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలని కోరింది. ముఖ్యంగా వైరస్ ప్రభావిత ప్రాంతాల చేసింది.

# వాంఖడేలో తడబడి నిలబడిన రాజస్థాన్.. ముంబై ఇండియన్స్‌కు భారీ టార్గెట్

డూ ఆర్ డై మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తడబడి నిలబడింది. యంగ్ డైనమైట్ వైభవ్ సూర్యవంశీ ఆరు బంతుల్లో కేవలం నాలుగు పరుగులే చేసి అవుటవ్వడం రాజస్థాన్‌కు పెద్ద దెబ్బగా మారింది. తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ బ్యాటర్లు భారీ స్కోర్ చేయడంలో విఫలమయ్యారు. అయితే ఆఖర్లో జోఫ్రా ఆర్చర్‌తో పాటు లోయర్ ఆర్డర్ రాణించడంతో 200కు పైగా స్కోర్ చేసింది. పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ముంబై ఈ మ్యాచ్‌లో గెలిచి తీరాల్సిందే.
ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్‌లో అర్హత సాధించేందుకు డూ ఆర్ డై మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆరంభంలో తడబడినా ఆఖర్లో నిలబడింది. రాజస్థాన్ రాయల్స్‌కు బలమైన ఆ జట్టు ఓపెనర్లు ఈ కీలక మ్యాచ్‌లో విఫలమయ్యారు. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీని సింగిల్ డిజిట్‌కే ముంబై ఇండియన్స్ ప్లాన్ చేసి మరీ పెవిలియన్‌కు పంపింది. ఆఖర్లో జోఫ్రా ఆర్చర్‌తో పాటు రవీంద్ర జడేజా కూడా రాణించడంతో రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 205/8 పరుగులు చేసింది.వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్‌కి వచ్చిన రాజస్థాన్ రాయల్స్ ఆరంభంలోనే తడబడింది. ప్రతి మ్యాచ్‌లో సిక్సర్ల వర్షం కురిపించే వైభవ్ సూర్యవంశీ ఆరు బంతులు క్రీజులో ఉన్నప్పటికీ కనీసం ఒక్క బౌండరీ కూడా నమోదు చేయలేదు. మంచి ఫామ్‌లో ఉన్నాడు అనుకున్న యశస్వి జైస్వాల్‌ను విల్ జాక్స్ పెవిలియన్‌కు పంపాడు. దాంతో రాజస్థాన్ రాయల్స్ ఆరంభంలోనే ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయిం ది.కెప్టెన్ రియాన్ పరాగ్ పవర్ ప్లే ఆఖరి ఓవర్‌లో బౌండరీలు బాదుతూ ఆఖరి బంతికి పెవిలియన్ బాట పట్టాడు. దాంతో రాజస్థాన్ రాయల్స్ పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. యశస్వి జైస్వాల్ 17 బంతుల్లో ఒక ఫోర్, మూడు సిక్సర్లతో 27 పరుగులు చేయగా.. వైభవ్ సూర్యవంశీ ఆరు బంతుల్లో నాలుగు, రియాన్ పరాగ్ 8 బంతుల్లో 14 పరుగులు చేసి




అవుటయ్యారు. దాంతో రాజస్థాన్ 54 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది.
ఒకవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు ధృవ్ జురేల్, దాసున్ శనక కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. శనక 15 బంతుల్లో మూడు సిక్సర్లతో 29 పరుగులు చేసి మంచి ఫామ్‌లో ఉన్నాడు అనుకున్న సమయంలో అనవసరంగా రనౌట్ అయ్యాడు. ధృవ్ జురేల్ 26 బంతుల్లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38 పరుగులు చేసి కార్బిన్ బాష్ యార్కర్‌కి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో 13 ఓవర్లలో 119/5 పరుగులు చేసింది. 15 బంతుల్లో 18 పరుగులు చేసిన డొనోవాన్ ఫెరీరా కూడా 16వ ఓవర్‌లో పెవిలియన్ బాట పట్టాడు.
టాప్ ఆర్డర్, మిడిలార్డర్ విఫలమవడంతో రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోర్ చేయలేదని అందరూ అనుకున్నారు. కానీ.. జోఫ్రా ఆర్చర్ ముంబై బౌలర్లకు సృష్టించాడు.

# బంతితోనూ దెబ్బకొట్టిన ఆర్చర్.. పోరాడుతున్న సూర్య, జాక్స్..!



భారీ ఛేదనలో ముంబై ఇండియన్స్‌కు రాజస్థాన్ రాయల్స్ పేసర్ ఆర్చర్(2-14) చుక్కలు చూపించాడు. బ్యాటుతో 32 పరుగులు చేసిన ఈ స్పీడ్‌స్టర్ బంతితోనూ విజృంభించి తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ(0)ను డకౌట్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో నమన్ ధిర్(6)ను బౌల్డ్ చేశాడు. ఆ షాక్ నుంచి తేరుకోకముందే.. డేంజరస్ రికెల్టన్(12) బర్గర్ బౌలింగ్‌లో వైభవ్ చేతికి చక్కాడు.వాంఖడేలో రాజస్థాన్‌కు భారీ స్కోర్ సమర్పించుకున్న ముంబై బ్యాటింగ్‌లో తడబడుతోంది. తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ(0)ను డకౌట్ చేసిన ఆర్చర్(2-14) తర్వాతి ఓవర్లో నమన్ ధిర్(6)ను బౌల్డ్ చేసి రెండో వికెట్ అందించాడు. బర్గర్ ఓవర్లో రికెల్టన్(12)కవర్స్‌లో వైభవ్ చేతికి చిక్కగా. 24 వద్ద మూడో వికెట్ పడింది.

# ఇది కదా కెప్టెన్ ఇన్నింగ్స్ అంటే.. పంజాబ్ కోసం ప్రాణాలు పెట్టిన సర్పంచ్ సాబ్!

పంజాబ్ కింగ్స్‌ను ప్లే ఆఫ్స్ రేసులో నిలపడానికి శ్రేయాస్ అయ్యర్ పోరాడిన తీరు వర్ణానాతీతం. డూ ఆర్ డై మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై స్పెషల్ క్లాస్ ఇన్నింగ్స్‌తో సెంచరీ చేశాడు. ఆరంభంలో వికెట్లు పడినప్పుడు ఓ కెప్టెన్‌గా ఇన్నింగ్స్‌ని నిలబెట్టిన అయ్యర్.. ఆ తర్వాత వరుస సిక్సర్లతో జట్టును గెలిపించి నెట్ రన్‌రేట్‌ను మెరుగుపరిచాడు. ఈ సీజన్‌లో తొలి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకుని పంజాబ్ విజయాల్లో సర్పంచ్ సాబ్ అయ్యాడు.పంజాబ్ కింగ్స్ ని ఐపీఎల్‌లో ఓ రేంజ్‌లో నిలబెట్టింది శ్రేయాస్ అయ్యర్ . ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ట్రోఫీ అందించిన శ్రేయాస్ అయ్యర్‌ను కేకేఆర్ వెంటనే రిలీజ్ చేసింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ భారీ ధరకు దక్కించుకుంది. అదే ఏడాది పంజాబ్‌ను ఫైనల్ వరకూ చేర్చి సర్పంచ్ సాబ్‌గా శ్రేయాస్



అయ్యర్ పేరు తెచ్చుకున్నాడు.
ఐపీఎల్ 2026లోనూ పంజాబ్ కింగ్స్ తొలి ఏడు మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఓడిపోలేదు. ఓటమి ఎరుగని జట్టుగా ఉన్న పంజాబ్ ఆ తర్వాత వరుసగా ఆరు ఓడి.. లక్నోపై చావో రేవో మ్యాచ్‌కి సిద్ధమైంది. ఆ మ్యాచ్‌లో ఓడిపోతే పంజాబ్ ఇంటిదారి పట్టడం ఖాయమనుకున్న సమయంలో శ్రేయాస్ అయ్యర్ కీలక ఇన్నింగ్స్‌తో జట్టును ప్రాణాలు పెట్టి మరీ గెలిపించుకున్నాడు.లక్నో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ మూడో ఓవర్‌కే రెండు వికెట్లు కోల్పోయింది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ తొలుత ఇన్నింగ్స్‌ని నిలబెట్టి, మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. ఆ తర్వాత ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌తో కలిసి లక్నో బౌలర్లను చెడుగుడు ఆడాడు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఎప్పుడైతే అవుటయ్యాడో అప్పటి నుంచి సిక్సర్ల మోత మోగించాడు.ఈ మ్యాచ్‌లో 51 బంతులు ఆడిన శ్రేయాస్ అయ్యర్ 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 101 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. విన్నింగ్ షాట్‌ని సిక్సర్‌గా మలిచిన అయ్యర్ సెంచరీతో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. జట్టును గెలిపించి ప్లే ఆఫ్స్ రేసులో నిలిపాడు. శ్రేయాస్ అయ్యర్ సూపర్ క్లాస్ సెంచరీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.పంజాబ్ కింగ్స్ జెర్సీ ధరించిన ఈ రెండేళ్లలో శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా ఐదు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్నాడు.

# యూపీఐ ద్వారా విత్ డ్రా ప్రారంభించే ముందు.. ఉద్యోగులు తప్పనిసరిగా అప్డేట్ చేయాల్సిన 5 విషయాలు ఇవే!



ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ తన చందాదారులకు సరికొత్త డిజిటల్ అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది. త్వరలోనే యూపీఐ ఆధారిత పీఎఫ్ బదిలీలు, విత్ డ్రాయల్స్ సేవలను ప్రారంభించేందుకు ఈపీఎఫ్ఓ వేగంగా అడుగులు వేస్తోంది. దీనివల్ల ఉద్యోగులు తమ పీఎఫ్ సొమ్మును నేరుగా, అత్యంత వేగంగా తమ బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసుకోవచ్చు. అయితే ఈ సరికొత్త సేవను ఎలాంటి అంతరాయం లేకుండా అందుకోవాలంటే ఈపీఎఫ్ఓ చందాదారులు తమ అకౌంట్లో అత్యంత కీలకమైన 5 వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. లేదంటే పీఎఫ్ క్లెయిమ్స్ రిజెక్ట్ అయ్యే ప్రమాదం ఉంటుంది. మరి అందుకు సంబంధించిన వివరాలు తెలుసుకుందాం.
ఈపీఎఫ్ఓ తీసుకువస్తున్న ఈ కొత్త డిజిటల్ విప్లవం ద్వారా ఉద్యోగులు తమ విత్ డ్రా చేసుకోదగిన పీఎఫ్ బ్యాలెన్స్‌ను ఆన్లైన్లో చూసుకుని, కేవలం యూపీఐ పిన్ ఎంటర్ చేయడం ద్వారా క్షణాల్లో సొమ్మును అకౌంట్లోకి తెచ్చుకోవచ్చు. కానీ, ఈ ప్రక్రియ అంతా డిజిటల్ అథెంటికేషన్ పై ఆధారపడి ఉంటుంది కాబట్టి, మీ ఖాతాలో 5 అంశాలు సరిగ్గా ఉన్నాయో లేదో ఇప్పుడే చెక్ చేసుకోండి. 1.యూఏఎన్ యాక్టివేషన్, పాస్‌వర్డ్యూపీఐ సేవలు ప్రారంభం కావాడనికి ముందే మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ యాక్టివ్ గా ఉందో లేదో చూసుకోవాలి. చాలా మంది తమ పాస్‌వర్డులను మర్చిపోతుంటారు లేదా పాత మొబైల్ నంబర్లను మార్చకుండా వదిలేస్తుంటారు. అత్యవసరంగా డబ్బులు విత్ డ్రా చేసుకోవాలనుకున్నప్పుడు ఇబ్బంది పడకుండా ఇప్పుడే మీ యూఏఎన్ పోర్టల్‌లోకి లాగిన్ అయి వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోండి.
2.ఆధార్, పాన్, పేరు వివరాలు సరిపోలాలిపీఎఫ్ క్లెయిమ్‌లు తిరస్కరణకు గురవడానికి అత్యంత ప్రధాన కారణం రికార్డులు సరిపోలకపోవడం. మీ ఆధార్ కార్డ్, పాన్ కార్డులలో ఉన్నట్లుగానే ఈపీఎఫ్ఓ రికార్డులలో కూడా మీ పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు, జెండర్ వివరాలు కచ్చితంగా ఒకేలా ఉండాలి. ఏ ఒక్క అక్షరం మారినా యూపీఐ వేరిఫికేషన్ ఫెయిల్ అవుతుంది. అలాగే పాన్ కార్డు లింక్ కాకపోతే పీఎఫ్ విత్ డ్రాయల్స్ పై ఎక్కువ టీడీఎస్ కట్ అవుతుంది.3. బ్యాంక్ ఖాతా వివరాలను జాగ్రత్తగా అప్డేట్ బ్యాంక్ ఖాతాకే వస్తాయి.


## భారత్ మ్యాచ్‌కు ప్రాధాన్యం ఇవ్వం.. ఎందుకంటే..! ఐసీసీ టోర్నమెంట్ ఏదైనా భారత్



ఐసీసీ టోర్నమెంట్ ఏదైనా భారత్ మ్యాచ్‌కు ఉండే క్రేజే వేరు. పురుషుల జట్టైనా, మహిళల టీమైనా నువ్వానేనా అంటూ తలపడడం అభిమానులకు భలే కిక్కిస్తుంది. ఈసారి మహిళల టీ20 ప్రపంచకప్‌లో మరోసారి దాయాదులు తాడోపేడో తేల్చుకోనున్నాయి. లీగ్ దశలో చిరకాల మ్యాచ్ గురించి పాక్ కెప్టెన్ ఫాతిమా సనా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అందరూ ఊహిస్తున్నట్టు ఇండియాతో మ్యాచ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వబోవని ఫాతిమా పేర్కొంది.టీ20 ప్రపంచకప్ సన్నాహాకాల్లో భాగంగా పాకిస్థాన్ జట్టు లాహోర్‌లో శిక్షణ శిబిరంలో బిజీగా ఉంది. జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌తో జరుగనున్న మ్యాచ్‌కు ఎలా సన్నద్ధమవుతున్నారు? అని కెప్టెన్ సనా ఫాతిమాను మీడియా ప్రశ్నించగా ఆమె 'అదేం లేదు.. ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలనుకోవడం లేదు' అని చెప్పింది. మేము ప్రపంచకప్ కోసం బాగా సన్నద్ధమయ్యాం.వరల్డ్‌కప్‌లో ప్రతి మ్యాచ్ ముఖ్యమే. టీ20 ఫార్మాట్లో ఎప్పుడు ఏదైనా జరగొచ్చు. అందుకని మేము ఒక మ్యాచ్ కోసం ప్రత్యేకంగా సిద్దమవ్వడం లేదు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ అందరికీ తెలిసిందే. దేవుడి ఆశీర్వాదంతో మేము మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటున్నాం అని ఫాతిమా వెల్లడించింది.భారత్ 13సార్లుఇటీవలే స్వదేశంలో జింబాబ్వేను వైట్‌వాష్ చేసిన పాకి స్థాన్ ప్రపంచకప్ పోటీలకు ఆత్మవిశ్వాస తో రానుంది. కెప్టెన్ ఫాతిమా 15 బంతుల్లోనే వేగవంతమైన అర్ధ శతకతో రికార్డు నెలకొల్పింది .

# రేసులో రాజస్థాన్, పంజాబ్, కోల్‌కతా.. వైభవ్ చెలరేగితే మిగతా రెండు జట్లు సర్దుకోవడమే!

ఐపీఎల్ 2026 లీగ్ మ్యాచ్‌లో ఈ రోజుతో ముగియనున్నాయి. ప్రస్తుతం ప్లే ఆఫ్స్ రేసులో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ఉన్నాయి. పంజాబ్ 15 పాయింట్లతో ఉండగా, రాజస్థాన్ 14, కోల్‌కతా 13 పాయింట్లతో ఉన్నాయి. రాజస్థాన్ రాయల్స్ మధ్యాహ్నం జరిగే మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధిస్తే ఎవరితో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్‌కు వెళ్లనుంది. లేకపోతే రాత్రి జరిగే మ్యాచ్ వరకూ ఎదురుచూడాల్సి వస్తుంది.
మొత్తానికి ఐపీఎల్ లీగ్ స్టేజ్ చివరి ఘట్టం వచ్చేసింది. ఆఖరి రోజు వరకూ ప్లే ఆఫ్స్‌లో నాలుగో స్థానం ఖరారు కాకపోవడమే ఈ సీజన్ హైలెట్. ఐదు జట్ల నుంచి రేసులోకి మూడు జట్లే మిగిలాయి. చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఎలిమినేట్ కాగా.. ప్లే ఆఫ్స్ రేసులో ఇప్పుడు పంజాబ్, రాజస్థాన్, కోల్‌కతా జట్లే మిగిలాయి.
ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు అడుగుపెట్టాయి. ఇందులో ఆర్సీబీ, గుజరాత్ క్వాలిఫైయర్ 1 ఆడనుండగా.. సన్‌రైజర్స్ ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. ఇక



లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ ఎప్పుడో ఎలిమినేట్ కాగా.. తాజాగా చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఎలిమినేట్ అయ్యాయి. ఇక మిగిలింది మూడే జట్లు. ఆ మూడు జట్లలో ఒకటే నాలుగో స్థానంలో నిలవనుంది.లక్నో సూపర్ జెయింట్స్‌పై గ్రాండ్ విక్టరీ తర్వాత పంజాబ్ కింగ్స్ 15 పాయింట్లతో నాలుగో స్థానంలోకి వచ్చింది. అయితే, పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కి వెళ్లడమా? ఇంటి దారి పట్టడమా? అనేది మాత్రం ఇవాళ జరిగే డబుల్ హెడ్డర్ మ్యాచ్‌ల మీద ఆధారపడి ఉంటుంది. మధ్యాహ్నం జరిగే మ్యాచ్‌లో ముంబై - రాజస్థాన్, రాత్రి కోల్‌కతా - ఢిల్లీ జట్లు తలపడనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌ల ఫలితాలే పంజాబ్ భవితవ్యాన్ని తేల్చనుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు ప్రస్తుతం 14 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది. ముంబై ఇండియన్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ విజయం సాధిస్తే.. ఏ జట్టు మీద ఆధారపడకుండా ప్లే ఆఫ్స్‌లో అడుగ ుపెట్టనుంది. రాత్రి జరిగే కోల్‌కతా - ఢిల్లీ మ్యాచ్ కూడా నామమాత్రంగానే జరుగుతుంది. దాంతో పాటు పంజాబ్ కూడా ఇంటిదారి పడుతుంది. రాజస్థాన్ ఓడిపోతే అప్పుడు ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు పంజాబ్, కోల్‌కతాకి ఉంటాయి.కోల్‌కతా నైట్ రైడర్స్ 13 పాయింట్లతో ఆరో స్థానంలో కొనసాగుతోంది.
రాత్రి జరిగే మ్యాచ్‌లో కోల్‌కతా ఢిల్లీతో తలపడనుంది. ఒకవేళ రాజస్థాన్ ముంబైపై ఓడిపోతే కేకేఆర్‌కు ఛాన్స్ ఉంటుంది. ఢిల్లీతో జరిగే మ్యాచ్‌లో కోల్‌కతా భారీ తేడాతో గెలిస్తేనే ప్లే ఆఫ్స్‌కు వెళ్లనుంది. పంజాబ్ కింగ్స్ నెట్ రన్‌రేట్ ం0.309 ఉండగా.. కోల్‌కతా నెట్ రన్‌రేట్ ం0.011గా ఉంది. దాంతో ఈ రోజు ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా మారనుంది.

# రాజస్థాన్‌పై రోహిత్ 200 కొట్టి పంజాబ్‌ను గెలిపిస్తాడు.. యుజ్వేంద్ర చాహల్ స్టేట్‌మెంట్




రోహిత్ శర్మ - యుజ్వేంద్ర చాహల్ బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రోహిత్ - చాహల్ ఎప్పుడు కలిసినా ఓ ఫన్నీ మూమెంట్ కచ్చితంగా ఉంటుంది. అయితే, లక్నోపై విజయం తర్వాత పంజాబ్ కింగ్స్ 15 పాయింట్లతో నాలుగో స్థానానికి వెళ్లింది. ప్లే ఆఫ్స్‌లో పంజాబ్ నిలవాలంటే ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడిపోవాలి. దాంతో రోహిత్ శర్మ 200 కొట్టి పంజాబ్‌ను ప్లే ఆఫ్స్‌కు పంపిస్తాడంటూ చాహల్ ఫన్నీ స్టేట్‌మెంట్ ఇచ్చాడు.పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ ప్లే ఆఫ్స్ భవితవ్యం ముంబై ఇండియన్స్ చేతుల్లో ఉంది. వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్ - రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ ఫలితం ఆధారంగానే పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసులో ఉంటుందా? లేక ఇంటిదారి పడుతుందా? అనేది ఆధారపడి ఉంది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కి ముందు యుజ్వేంద్ర చాహల్ చేసిన స్టేట్‌మెంట్ ఇప్పుడు వైరల్‌గా మారింది.లక్నో సూపర్ జెయింట్స్‌తో ఇకానా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఘన విజయం సాధించింది. అప్పటి వరకు వరుసగా ఆరు ఓటములు ఎదుర్కొన్న పంజాబ్ కింగ్స్.. ఈ విజయంతో ఓటముల పరంపరకు బ్రేక్ ఇచ్చింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ సెంచరీ రాణించడంతో పంజాబ్ ఘన విజయం సాధించింది. ఇదే మ్యాచ్‌లో యుజ్వేంద్ర చాహల్ రెండు వికెట్లు తీసుకుని మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.మ్యాచ్ అనంతరం యుజ్వేంద్ర చాహల్ మాట్లాడుతూ ఓ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. "రాజస్థాన్ రాయల్స్‌పై రోహిత్ శర్మ 200 స్కోర్ చేస్తాడని నేను అనుకుంటున్నాను. అదే సమయంలో వైభవ్ సూర్యవంశీ డకౌట్ అవ్వాలి. మేం ప్లే ఆఫ్స్‌కి క్వాలిఫై కావాలి" అంటూ చాహల్ అన్నాడు.ముంబై ఇండి యన్స్‌తో జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడిపోతే.. పంజాబ్ కింగ్స్‌తో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ప్లే ఆఫ్స్ అవకాశం ఉం టుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 15 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. 14 పాయింట్లతో రాజస్థాన్ రాయల్స్ ఐదు, 13 పాయింట్లతో కోల్‌కతా నైట్ రైడర్స్ ఏడో స్థానంలో ఉన్నాయి.డబుల్ హెడ్డర్‌లో భాగంగా ముంబై జరగనుంది.

# తప్పుడు ఫారం దాఖలు చేస్తే ఏమి జరుగుతుంది? పరిణామాలు, దానిని ఎలా సరిదిద్దాలి?

ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. అయితే, తమ ఆదాయాలను సరిగ్గా లెక్క చూసుకుని సరైన ఐటీఆర్ ఫారం ఎంచుక ోవాలి. ఒక వేళ పొరపాటున తప్పుడు ఐటీఆర్ ఫారం సబ్మిట్ చేస్తే ఏమి జరుగుతుంది? దాని వల్ల వచ్చే పరిణామాలు ఏముంటాయి? దానిని ఎలా సరిదిద్దాలి? అనే వివరాలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసే సమయం వచ్చేసింది. పన్ను చెల్లింపుదారులు తమ రిటర్నులు దాఖలు చేసే ప్రక్రియను సులభతరం చేసుకునేందుకు వీలుగా ఆదాయపు పన్ను శాఖ ఇప్పటికే ఐటీఆర్ ఫారాలను నోటిఫై చేసింది. అయితే, పన్ను రిటర్నులు ఫైల్ చేసేటప్పుడు సరైన ఐటీఆర్ ఫారం ఎంచుకోవడం అత్యంత కీలకం. ఒక వేళ మీరు మీ ఆదాయ వనరులకు సరిపోలని, తప్పుడు ఐటీఆర్ ఫారం ఎంచుకుని సబ్మిట్ చేస్తే ఏం జరుగుతుంది? ఆదాయపు పన్ను శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? ఆ తప్పులను ఎలా సరిదిద్దుకోవాలో పూర్తి వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఆదాయపు పన్ను శాఖ ప్రతి కేటగిరీ పన్ను చెల్లింపుదారుల కోసం (ఉద్యోగులు, వ్యాపారస్తులు, మూలధన లాభాలు లేదా విదేశీ ఆస్తులు ఉన్నవారు) విడి విడిగా ఐటీఆర్ ఫారాలను రూపొం దించింది. ఒక వేళ మీరు పొరపాటున తప్పు ఫారం ఎంచుకుంటే అది మీ రిటర్నుల ప్రాసెసింగ్‌ను నిలిపివేయడమే కాకుండా మరికొన్ని ఇబ్బందులకు దారి



తీయవచ్చు. మీరు ఆన్‌లైన్‌లో ఐటీఆర్ దాఖలు చేసిన తర్వాత సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్ ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా దానిని పరిశీలిస్తుంది. ఫారంలో టెక్నికల్ లోపాలు ఉన్నా లేదా ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ రికార్డులతో సమాచారం సరిపోలకపోయినా దానిని డిఫెక్టివ్ రిటర్న్ గా పరిగణిస్తారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139 (9) కింద మీకు నోటీసు పంపిస్తారు. నోటీసు వచ్చిన తర్వాత ఆ తప్పును సరిదిద్దుకోవడానికి ట్యాక్స్ పేయర్లకు సాధారమంగా 15 రోజుల సమయం మాత్రమే ఉంటుంది. నిర్ణీత 15 రోజుల గడువులోగా సదరు లోపాన్ని సరిచేయకపోతే, మీరు అసలు ఐటీఆర్ దాఖలు చేయనట్లుగానే పరిగణిస్తారు. తప్పులు సరిదిద్దే వరకు మీ రిటర్న్ ప్రాసెస్ అవ్వదు. దీనివల్ల మీకు రావాల్సిన ట్యాక్స్ రీఫండ్లు నిలిచిపోతాయి.
ఒక వేళ ఆదాయాన్ని తక్కువగా చూపినట్లు గుర్తిస్తే భవిష్యత్తులో స్క్రూటీని నోటీసులు, ఆదనపు పన్ను, వడ్డీ, జరిమానాలు ఎదుర్కోవాల్సి రావచ్చు.ఎలా సరిదిద్దుకోవాలి?పొరపాట్లను సరిదిద్దు కోవడానికి ఆదాయపు పన్ను శాఖ అవకాశం కల్పిస్తుంది. ఇందుకోసం రివైజ్డ్ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. సంబంధిత అసెస్మెంట్ ఇయర్ ముగిసే వరకు ఆన్‌లైన్ ఈ-ఫైలింగ్ పోర్టల్ లోకి వెళ్లి, మునుపటి రిటర్నును రివైజ్ చేసే ఆప్షన్ ను ఎంచుకోవాలి. అక్కడ సరైన ఐటీఆర్ ఫారంను ఎంపిక చేసుకుని, సరైన వివరాలతో మళ్లీ సబ్మిట్ చేయాలి.

## కామాఖ్యా దేవి ఆలయంలో సూర్య-జ్యోతిక ప్రత్యేక పూజలు.. వైరల్ అవుతున్న స్టార్ కపుల్ ఫోటోలు



కోలీవుడ్‌లో అత్యంత అభిమానాన్ని సంపాదించిన జంటల్లో సూర్య--జ్యోతిక జంటకు ప్రత్యేక స్థానం ఉంది. తెరపై తమ అద్భుతమైన కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ జంట, నిజ జీవితంలోనూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యక్తిగత జీవితాన్ని, కెరీర్‌ను సమతూకంగా కొనసాగిస్తూ అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఈ స్టార్ కపుల్ కెరీర్ పరంగా కూడా మంచి జోష్‌లో ఉన్నారు. ఇటీవల సూర్య నటించిన 'కరుప్పు' చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోగా, జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన 'సిస్టం' సినిమా కూడా మంచి స్పందనను అందుకుంది. వరుస విజయాలతో ఫుల్ హ్యాపీగా ఉన్న ఈ జంట తాజాగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లారు.

దీనిలో భాగంగా సూర్య, జ్యోతిక కలిసి అస్సాంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కామాఖ్యా దేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అక్కడ కొన్ని ప్రత్యేక ఫోటోలకు పోజులిచ్చారు. సాంప్రదాయ దుస్తుల్లో సూర్య, జ్యోతిక ఎంతో సింపుల్‌గా, ప్రశాంతంగా కనిపించారు. వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. అభిమానులు కూడా ఈ ఫోటోలను పెద్ద ఎత్తున షేర్ చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. "ఎవర్‌గ్రీన్ జంట", "సక్సెస్ తర్వాత దైవ దర్శనం చాలా మంచి విషయం", "ఇద్దరూ చాలా అందంగా ఉన్నారు", "ఇదే నిజమైన పవర్ కపుల్" అంటూ చేస్తున్నారు.

## బాక్సాఫీస్ వద్ద 'దృశ్యం 3' సునామీ.. కేవలం 3 రోజుల్లోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో మోహన్‌లాల్!




మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, సెన్సేషనల్ డైరెక్టర్ జీతు జోసెఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. థియేటర్లలోకి వచ్చిన కేవలం మూడు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం మూడో రోజు ముగిసే సమయానికి ఈ చిత్రం గ్లోబల్ వైడ్‌గా ఏకంగా రూ. 117.17 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించడమే కాకుండా, మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యంత వేగంగా వంద కోట్ల క్లబ్‌లో చేరిన రెండవ సినిమాగా సరికొత్త చరిత్ర లిఖించింది.

బాక్సాఫీస్ లెక్కల విష యానికి వస్తే ఇండియాలో ఈ సినిమా ఇప్ప టివరకు రూ. 40.60 కోట్ల నెట్ వసూలు చేయగా, మొదటి రోజుతో పోలిస్తే శని, ఆదివా రాల్లో కలెక్షన్లు భారీగా పుంజుకున్నాయి. విదేశాల్లో కూడా ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటంతో ఓవర్సీస్ మార్కెట్‌లోనే ఏకంగా రూ. 70 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది.

ఎప్పటిలాగే మలయాళ వెర్షన్ రూ. 11.65 కోట్ల నెట్ కలెక్షన్లతో టాప్‌లో నిలవగా, తెలుగు, తమిళ, కన్నడ వెర్షన్లు కూడా మంచి వసూళ్లను సాధిస్తున్నాయి. మిశ్రమ సమీక్షలు వచ్చినప్పటికీ జార్జ్‌కుట్టి పాత్రపై ఉన్న క్రేజ్ ప్రేక్షకులను థియేటర్లకు పరుగులు పెట్టిస్తు ఒడటంతో కేరళలో దాదాపు 67% పైగా అక్యుపెన్సీతో థియేటర్లు హౌస్‌ఫుల్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి. ఈ ఘన విజయంపై మోహన్‌లాల్ సోషల్ మీడియా వేదికగా స్పం దిస్తూ, గడిచిన 13 ఏళ్లుగా జార్జ్‌కుట్టి కుటుంబంపై ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ, నమ్మకానికి చేతులెత్తి ధన్యవాదాలు తెలిపారు.

## సెక్రటరీగా పోటీ చేసినా ఓడిపోతా.. పొలిటికల్ ఎంట్రీపై సల్మాన్ ఖాన్ కామెంట్స్!



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ తాను రాజకీయాల్లోకి ఎందుకు రావడం లేదనే విషయంపై తాజాగా స్పందించాడు. ఇటీవల 'ది కపిల్ శర్మ షో'లో పాల్గొన్న సల్మాన్‌ను హోస్ట్ కపిల్ శర్మ ఒక ఆసక్తికరమైన ప్రశ్న అడిగారు. సార్, దేశంలోని చాలా రాజకీయ పార్టీలు పెద్ద పెద్ద స్టార్లను తమ పార్టీల్లోకి ఆహ్వానించి, వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయిస్తుంటాయి. దేశంలో మీకంటే ఎక్కువ పాపులారిటీ ఉన్నవారు ఎవరున్నారు? మరి మీకెప్పుడూ ఎన్నికల్లో నిలబడాల నిపించలేదా? అని ప్రశ్నించారు.

దీనికి సల్మాన్ ఖాన్ తనదైన శైలిలో మాట్లాడుతూ.. నాకు ఎన్నికల్లో పోటీ చేయాలని చాలాసార్లు అనిపిస్తుంది. కానీ ఆ తర్వాత నేనుండే బిల్డింగ్ వైపు చూస్తాను. మా బిల్డింగ్‌లో మొత్తం ఎనిమిది ఫ్లాట్లు ఉంటే.. అందులో మూడు ఫ్లాట్లు మావే. దేశ ప్రధాని, మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సంగతి పక్కన పెడితే.. ఒకవేళ నేను మా బిల్డింగ్ సెక్రటరీ పదవికి పోటీ చేసినా ఘోరంగా ఓడిపోతాను. ఎందుకంటే నా సొంత ఇంట్లోని వాళ్లే నాకు ఆ మూడు ఓట్లు కూడా వేయరు అంటూ సల్మాన్ సరదాగా వ్యాఖ్యానించారు. తన కుటుంబ సభ్యులే తనను గెలవనివ్వరంటూ ఆయన చేసిన ఈ కామెంట్స్ ప్రేక్షకులను ఎంతగానో నవ్వించాయి. ఇక సినిమాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ త్వరలోనే 'మాతృభూమి' (గతంలో 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్') అనే పవర్‌ఫుల్ వార్ డ్రామాలో కనిపించనున్నారు. అపూర్వ లఖియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో చిత్రంగద సింగ్ కథానాయికగా నటిస్తోంది. 2020 జూన్ 15న గల్వాన్ లోయలో చైనా సైనికులతో భారత జవాన్లు జరిపిన పోరాటం నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. దీనితో పాటు ప్రముఖ తెలుగు నిర్మాత దిల్ రాజు నిర్మాణంలో, వంశీ పైడిపల్లి దర్శకత్వంలో రాబోతున్న ఒక భారీ చిత్రంలో కూడా సల్మాన్ ఖాన్ నటించనున్నారు.

## విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన'లో 'కన్నప్ప' బ్యూటీ స్పెషల్ సాంగ్!



టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, టాలెంటెడ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రౌడీ జనార్ధన'. ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాలో మాస్ ఆడియన్స్‌ను ఊపేసే ఒక అదిరిపోయే స్పెషల్ సాంగ్ ఉండబోతోందట. దర్శకుడు రవి కిరణ్ ఈ పాట కోసం ఒక పవర్‌ఫుల్ సిచువేషన్‌ను సిద్ధం చేయగా, అందులో విజయ్ పక్కన స్టెప్పులేసేందుకు 'కన్నప్ప' ఫేమ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెతో చర్చలు నడుస్తున్నాయని, అంతా అనుకూలిస్తే రౌడీ హీరోతో కలిసి ప్రీతి ముకుందన్ మాస్ డ్యాన్స్‌తో థియేటర్లలో రచ్చ చేయడం ఖాయమని అంటున్నారు. ఈ సినిమాపై అంచనాలు పెంచే మరో క్రేజీ అప్‌డేట్ ఏంటంటే.. టాలీవుడ్ యాంగ్రీ మ్యాన్, సీనియర్ హీరో రాజశేఖర్ ఈ చిత్రంలో ఒక అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్‌ను మునుపెన్నడూ చూడని విధంగా, ఎంతో వైవిధ్యంగా డిజైన్ చేశారట. ముఖ్యంగా రాజశేఖర్ సరికొత్త లుక్ ఈ సినిమాకే పెద్ద హైలైట్‌గా నిలుస్తుందని ఇండస్ట్రీ టాక్. మహానటి కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఓ వైపు 'రణబాలి' సినిమా చేస్తూనే, మరోవైపు ఈ 'రౌడీ జనార్ధన' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కమర్షియల్ సక్సెస్ అందుకోవాలని విజయ్ దేవరకొండ పూర్తి కసిగా ఉన్నాడు.

## రాయలసీమ యాసలో అఖిల్ కొత్త ప్రయోగం.. 'లెనిన్'తో భారీ హిట్‌పై ఫుల్ ఫోకస్!




అక్కినేని యువ హీరో అఖిల్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తున్న 'లెనిన్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకోవడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రం ప్రత్యేకత ఏమిటంటే, కథ మొత్తం రాయలసీమ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో సాగనుండటం. ముఖ్యంగా చితూరు ప్రాంత జీవనశైలి, అక్కడి పరిస్థితులు, స్థానిక సంస్కృతిని ప్రధానంగా చూపిం చనున్నట్లు తెలుస్తోంది. కథలోని పాత్రల సహజత్వాన్ని ప్రేక్షకులకు దగ్గర చేయాలనే ఉద్దేశంతో దర్శకుడు యాసకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని సమాచారం. సినిమాలో ప్రధాన పాత్రల సంభాషణలు పూర్తిగా రాయలసీమ యాసలోనే ఉండనున్నాయి. ముఖ్యంగా అఖిల్ పాత్రకు కూడా అదే తరహా డైలాగ్ డెలివరీ ఉండబోతోందట. టీజర్‌లో అఖిల్ వాయిస్ కొంత భిన్నంగా అనిపించినా, సినిమాలో మాత్రం ఆయన స్వరానికే రాయలసీమ యాసను జోడించేలా ప్రత్యేకంగా వర్క్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకు తన కెరీర్‌లో ఎక్కువగా క్లాస్, అర్బన్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించిన అఖిల్‌కు ఇది పూర్తిగా కొత్త ప్రయోగంగా భావిస్తున్నారు. రాయలసీమ యాసలో డైలాగ్స్ చెప్పడం, స్థానిక భాషా శైలిని అలవాటు చేసుకోవడం వంటి అంశాలపై అఖిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం.

ఈ చిత్రంలో అందాల భామ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. అఖిల్-భాగ్యశ్రీ జంట మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా సహజంగా వచ్చిందని, ముఖ్యంగా ఎమోషనల్ మరియు లవ్ ట్రాక్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉం టుందని సమాచారం. ఇక అఖిల్ ఈ సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. గత చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో 'లెనిన్' ద్వారా బలమైన కంబ్యాక్ ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నారని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే సినిమా అవుట్‌పుట్ పట్ల చిత్రబృందం కూడా చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీజర్‌తోనే సినిమాపై ఆసక్తి పెంచిన 'లెనిన్', విడుదల తర్వాత అఖిల్ కెరీర్‌లో కీలక మలుపు తీసుకురావచ్చని అభిమానులు భావిస్తున్నారు. మరి ఈ సినిమాతో లేదా అనేది చూడాలి.

## ఓటీటీలోకి ధనుష్ 'కర'.. స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే?




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన తాజా రూరల్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ సినిమా 'కర' థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోపే ఓటటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకుంది. మే 28 (2026) నుండి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉండబోతుంది. మమితా బైజు (మలయాళ 'ప్రేమలు' ఫేమ్) ఇందులో కథానాయికగా నటించగా.. కేఎస్ రవికుమార్, జయరామ్, సూరజ్ వెంజరమూడు కీలక పాత్రల్లో నటించారు. విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించాడు.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇది 1991 గల్ఫ్ వార్ నేపథ్యంలో సాగే ఒక పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్. ఇందులో కరస్వామి అలియాస్ కర (ధనుష్) ఒక ప్రొఫెషనల్ దొంగ. తాను ప్రాణంగా ప్రేమించిన అనుకుంటాడు.

## కూతురితో కలిసి ఆ సినిమా చూస్తే కన్నీళ్లు ఆపుకోలేను : ప్రియాంకా చోప్రా భర్త నిక్ జోనస్



ప్రముఖ హాలీవుడ్ పాప్ సింగర్, ప్రియాంకా చోప్రా భర్త, నటుడు నిక్ జోనస్ ఒక డిస్నీ సినిమా చూసిన ప్రతిసారీ భావోద్వేగానికి గురవుతానని, తన కళ్లలో నీళ్లు తిరుగుతాయని చెప్పుకొచ్చాడు. అయితే ఆ చిత్రం మరేదో కాదు.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ పొందిన యానిమేషన్ క్లాసిక్ 'ది లయన్ కింగ్' న్యూయార్క్ నగరంలో అతడు నటించిన తాజా చిత్రం 'పవర్ బల్లాడ్'మీడియా ప్రమోషన్స్‌లో నిక్ జోనస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోస్ట్ జోష్ హెరోవిట్జ్.. మిమ్మల్ని ఎప్పుడైనా బాగా కదిలించిన పాటలు లేదా సినిమాలు ఉన్నాయా? అని నిక్ జోనస్‌ను ప్రశ్నించారు .దీనికి నిక్ స్పందిస్తూ, తన నాలుగేళ్ల కుమార్తె మాల్తీ మేరీతో కలిసి చూసే విషయాలపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "నా కొత్త సినిమాలో నేను లేని రెండు సన్నివేశాలు ఉన్నాయి. ఒక తండ్రిగా అవి నా హృదయాన్ని ఎంతగానో హత్తుకున్నాయి. కుటుంబం, ఆ బంధాల గురించిన భావోద్వేగాలను అవి గుర్తు చేస్తాయి. ఇక ఇది కాకుండా, నేను ఏ సినిమా చూసి ఎక్కువ ఏడుస్తానంటే.. అది కచ్చితంగా 'ది లయన్ కింగ్' చిత్రమే. చిన్నప్పుడు నన్ను ఎంతగానో ప్రభావితం చేసి, నా వ్యక్తిత్వాన్ని మలిచిన ఇలాంటి కథలను ఇప్పుడు నా కుమార్తెతో కలిసి చూడటం, ఆ అనుభవాలను ఆమెతో పంచుకోవడం నిజంగా ఒక ప్రత్యేకమైన అనుభూతి" అని నిక్ జోనస్ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా ఫ్లైట్లలో ప్రయాణించేటప్పుడు సినిమాలు చూస్తూ తాను ఎప్పుడూ ఎమోషనల్ అవుతుంటానని కూడా ఆయన నవ్వుతూ చెప్పారు.

కాగా, నిక్ జోనస్ -- ప్రియాంకా చోప్రా దంపతులకు 2022లో సరోగసీ ద్వారా కుమార్తె మాల్తీ మేరీ జన్మించిన సంగతి తెలిసిందే. ఇటీవలె ప్రియాంకా చోప్రా సైతం ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొని తమ కుమార్తె పెంపకం గురించి మాట్లాడారు. మాల్తీ పెద్దదవుతున్న కొద్దీ ఆమెకు వీలైనంత వరకు సాధారణ జీవితాన్ని, ప్రైవసీని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నామని, లోకంలో మంచి వ్యక్తులు కూడా ఉంటారనే నమ్మకంతో ఆమె భయం లేకుండా పెరగాలని కోరుకుంటున్నట్లు ప్రియాంక పేర్కొన్నారు.

## 'హల్లల్లల్లో'తో సోషల్ మీడియాలో పెద్ది మేనియా.. చరణ్ స్టెప్పులు, మాస్ బీట్‌తో సాంగ్ వైరల్!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' ప్రమోషన్స్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారీ హైప్‌ను సృష్టిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ట్రైలర్, తొలి రెండు పాటలు ప్రేక్షకుల్లో అంచనాలను పెంచగా.. ఇప్పుడు మూడో సాంగ్ 'హల్లల్లల్లో' వచ్చి సోషల్ మీడియాలో కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టింది. గత రెండు రోజులుగా ప్రోమోతోనే వైరల్ అయిన ఈ పాట.. తాజాగా పూర్తి వీడియో విడుదల కావడంతో మెగా అభిమానుల్లో మరింత జోష్ నింపింది. భోపాల్‌లో జరిగిన 'పెద్ది కీ ఆవాజ్' ఈవెంట్‌లో ఈ పాటను గ్రాండ్‌గా లాంచ్ చేస్తారని అభిమానులు భావించారు. అయితే అక్కడ ఆడియో వెర్షన్ మాత్రమే విడుదల చేశారు. దీంతో పూర్తి వీడియో కోసం ఆసక్తిగా ఎదురుచూసిన అభిమానులకు ఇప్పుడు మేకర్స్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. విడుదలైన కొద్ది సేపటికే ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి దూసుకెళ్లింది. "హల్లల్లల్లో... హల్లో హల్లల్లల్లో హల్లల్లో... బావ చీర చొక్కా చిక్కడిపోవాలో..." అంటూ సాగే లిరిక్స్ యూత్‌ను బాగా ఆకట్టుకుంటున్నాయి. రొమాంటిక్ టచ్‌తో పాటు మాస్ ఎనర్జీని కలిపి రూపొందించిన ఈ పాటలో రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన స్టైలిష్ స్టెప్పులు, రా అండ్ రస్టిక్ లుక్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. ఈ పాటకు ప్రముఖ రచయిత అనంత్ శ్రీరామ్ సాహిత్యం అందించగా, గాయని రక్షిత సురేష్ తన గాత్రంతో ప్రత్యేకమైన ఫీల్ తీసుకొచ్చారు. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కంపోజ్ చేసిన డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్, జాన్వీ కపూర్ కెమిస్ట్రీ పాటకు మరో ప్లస్ పాయింట్‌గా నిలిచింది.

ఇక 'పెద్ది' సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. 'చికిరి చికిరి', 'రయ్ రయ్ రా రా' పాటల నుంచి ట్రైలర్ వరకు ప్రతి అప్డేట్ అభిమానులను ఆకట్టుకుంది. ముఖ్య ంగా ఈ సినిమా క్లైమాక్స్‌పై చిత్రబృందం పదే పదే ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు రూపొందించిన ఈ ముగింపు సన్నివేశం ప్రేక్షకులకు భారీ సర్‌ప్రైజ్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. ప్రమోషన్స్ విషయంలో కూడా చిత్రబృందం ఎక్కడా తగ్గడం లేదు. దేశవ్యాప్తంగా ప్రత్యేక ఈవెంట్లు నిర్వహిస్తూ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేస్తున్నారు. బెంగళూరు,